ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

అన్నమయ్య

జిల్లా వార్తలు

5

మంగళవారం 29 జులై 2025



నాటి పాపం...

నేటికీ శాపం

లేని భూమి ఉన్నట్లు చూపిన రీసర్వే లెక్కలు


- జాయింట్ ఎల్పీఎం పేరుతో రెవెన్యూ చక్రబంధం
- రైతులకు తల్లికి వందనం.. అన్నదాత సుఖీభవ పథకాలు దూరం
- ఏడాదైనా బాధితులు వేలల్లోనే ● రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ

భూసంస్కరణల పేరుతో నాటి వైసీపీ ప్రభుత్వం చేసిన రీసర్వే వేలాదిమంది రైతుల పాలిట శాపంగా మారింది. లేనిభూమి ఉన్నట్టు, ఉన్న భూమి లేనట్టు రీసర్వే అనంతరం తప్పుడు రికార్డులు తయారవ్వడంతో వాటిని సరిదిద్దుకోలేక బాధితులు తలలు పట్టుకుంటున్నారు. తప్పుడు రికార్డులతో ఆయా భూముల క్రయ విక్రయాలు ఆగిపోయాయి. బ్యాంకులలో పంట రుణాల రెన్యువల్ సమస్యగా మారింది. ప్రభుత్వం విద్యార్థుల తల్లులకు అందిస్తున్న తల్లికి వందనం నిధులు పడలేదు. త్వరలో పడనున్న అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితాలో పేరు లేకుండాపోయింది. ఇదంతా వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయమేనని పేద కుటుంబాల వారు వాపోతున్నారు.

బి.కొత్తకోట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన రీసర్వే దెబ్బకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక రైతుకు తన ఖాతా నెంబరులో తనకు ఉన్న అన్ని సర్వే నెంబర్లు, ఆయా నెంబర్లలో ఉన్న విస్తీర్ణం 1బిలో రావాలి. ఒక్కో నెంబరులో ఉన్న విస్తీర్ణం విడివిడిగా అడంగల్ పహాణీలో వస్తుంది. రీసర్వే సమయంలో జాయింట్ ఎల్పీఎంలు ఇవ్వడంతో వ్యక్తిగతంగా ఖాతా నెంబరుతో 1బి, సర్వే నెంబరుతో అడంగల్ రాకుండాపోతున్నాయి. ఒక సర్వే నెంబరులో ఏ రిజిస్టర్ మేరకు ఉన్న విస్తీర్ణం సబ్‌డివిజన్‌గా మారి వివిధ రైతులకు ఉన్న హక్కు మేరకు కేటాయించబడి ఉంటుంది. పూర్వం ఒక సర్వే నెంబరులో 20 ఎకరాలు ఉంటే కాలక్రమంలో క్రయవిక్రయాల వల్లనో, వారసత్వ హక్కు ద్వారానో ఎన్నో లెటర్లుగా విడిపోయి ఉంటుంది. ఆ మేరకు యథావిధిగా వివరాలు పొందుపరచకుండా అందరికీ ఒకే విస్తీర్ణం వచ్చేలా పెట్టడంతో రైతులకు వాస్తవ విస్తీర్ణం కంటే ఎక్కువగా భూమి ఉన్నట్టు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో చూపుతోంది. దీంతో క్రయవిక్రయ సమస్యలతో పాటు ఎక్కువ భూమి ఉందంటూ ప్రభుత్వ పథకాలకు అర్హత కోల్పోతున్నామని బాధిత రైతులు వాపోతున్నారు. పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీలు గుట్టలుగుట్టలుగా పేరుకుపోయాయి.

రీసర్వే బాధితులు వేలల్లోనే..

వైసీపీ ప్రభుత్వం చరమాంకంలో చేసిన రీసర్వేలో మండలానికి మూడు, నాలుగు గ్రామాలను మొదటి విడతలో ఎంచుకున్నారు. సర్వే రాళ్లకు సైతం జగన్ బొమ్మ చెక్కించడంలో చూపిన శ్రద్ధ సరైన వివరాలు నమోదు చేయడంపై చూపకపోవడంతో వేలాదిమంది రైతులు ఇరుకునపడ్డారు. బి.కొత్తకోట మండలంలో గుమ్మసముద్రం, కోటావూరు, బయప్పగారిపల్లి, తుమ్మణంగుట్ట పంచాయతీలలో రీసర్వే జరిగింది. ఈ నాలుగు పంచాయతీలలో రీసర్వే బాధితులు 3 వేలకు పైగా ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. తల్లికివందనం నిధులు పోయాయి. అన్నదాత సుఖీభవ నిధులైనా వచ్చేలా చూడండి సార్.. అంటూ తహసీల్దార్ కార్యాలయం వద్ద కాపుకాసే వారు కొందరైతే, కడుపు మండి అధికారులపై ధ్వజమెత్తేవారు మరికొందరు. ఇదే విషయమై రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్ గుమ్మసముద్రంలో పర్యటించి, భూసమస్యలపై సబ్‌కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ పెట్టిస్తే 500కుపైగా అర్జీలొచ్చాయి. వాటి పరిష్కారానికి మోక్షం ఎప్పుడు? మా బాధలు తీరేదెప్పుడని రైతులు ఆవేదన చెందుతున్నారు.



0.01 సెంట్ల స్థానంలో 6.1060 ఎకరాలు చూపుతున్న 1బి రిపోర్టు

అత్తపేరున భూమి ఉన్నందుకు

ఈ చిత్రంలోని దంపతుల పేర్లు శిరీష, చంద్రశేఖర్. ఊరు గుమ్మసముద్రం పంచాయతీ వడుగులవారిపల్లి. వీరి కుమార్తెలు లాస్య 5, దివ్య 3వ తరగతి చదువుతున్నారు. శిరీష అత్త సుబ్బమ్మ పేరున 5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉంది. ఆమెకు ఇద్దరు కొడుకులు కాబట్టి అందులో సగం శిరీషకు వస్తుంది. అది కూడా ప్రస్తుతానికి లేదు. అత్త తమ రేషన్‌కార్డులో ఉండటం, ఆమె పేరున 10 ఎకరాలకు పైగా భూమి ఉన్నట్లు తప్పుడు రికార్డు ఉన్న కారణంగా తన బిడ్డలకు తల్లికి వందనం పడలేదని ఆమె వాపోతోంది. తప్పులు సరిదిద్దమని దరఖాస్తు చేసుకున్నా ఇంకా సరిచేయలేదని తనకు న్యాయం చేయాలని కోరుతోంది.



తల్లికి వందనం నిధులకు దూరమైన శిరీష దంపతులు

తప్పుడు వివరాలతో పథకాలు కోల్పోతున్నాం

ఈ చిత్రంలోని తల్లి పేరు ఉత్తనూరు రెడ్డెమ్మ. గుమ్మసముద్రం పంచాయతీ బావగారిపల్లెకు చెందిన పేద రైతు కుటుంబం. పిల్లలు భార్గవి, మధు, హర్షవర్ధన్‌లు చదువుకుంటున్నారు. భర్త చినరెడ్డెప్ప పేరున ఖాతా నెంబర్-875 మేరకు 1.56 ఎకరాల భూమి ఉంది. రీసర్వే పుణ్యమా అని 20 ఎకరాలకు పైగా ఉన్నట్లు జాయింట్ ఎల్పీఎం చూపుతోంది. దీంతో తన పేరిట తల్లికి వందనం నిధులు పడలేదని సచివాలయంలో అడిగితే రికార్డుల్లో భూమి ఎక్కువగా ఉన్నందున పడలేదని అంటున్నారని వాపోతోంది. పైగా అన్నదాత సుఖీభవ పథక అర్హుల జాబితాలోనూ తన భర్త పేరు రాలేదని తమ కష్టం ఎవరికి చెప్పుకోవాలని అంటోంది.



తప్పుడు భూవివరాలతో అన్యాయం జరిగిన రెడ్డెమ్మ కుటుంబం



అర్జీలను పరిశీలిస్తున్నాం..

రీసర్వే సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి భూవివరాలను సరిదిద్దే ప్రక్రియ నిరంతరం సాగుతోంది. పెద్దసంఖ్యలో ఉన్నందున సమయం పడుతోంది. లేనిభూమి ఉన్నట్లు ఆన్‌లైన్‌లో రావడం వాస్తవమే. దీనివల్ల ప్రభుత్వ పథకాలకు దూరం అయిన వారు గ్రీవెన్స్ సహాయం పొందవచ్చు. రీసర్వే సమస్యల పరిష్కారంపై సిబ్బంది పనిచేస్తున్నారు

- బావాజాన్, తహసీల్దార్, బి.కొత్తకోట.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపొద్దు

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. రాయచోటి మండలం మాధవరం గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్డివారిపల్లెకు చెందిన జె.తిమ్మారెడ్డి, రమాదేవిలు కలెక్టర్‌తో మాట్లాడుతూ మా కుమారుడు గరుడారెడ్డి (11) పుట్టుకతోనే బుద్ధిమాంద్యం పుట్టాడని, లేవలేడు, నడవలేడని, అతడికి ప్రస్తుతం పెన్షన్ రూ.6 వేలు వస్తోందని దానిని రూ.15 వేలకు పెంచాలని కలెక్టర్‌ను కోరారు. కలకడ మండలం కదిరాయచెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని ముందరపల్లెకు చెందిన గువ్వా వెంకటప్ప తాను 2023 డిసెంబరులో పొలంలో బోరు వేసుకున్నానని, జనవరి నెలలో ట్రాన్స్‌ఫార్మర్ కొరకు అర్జీ ఇచ్చానని, కలెక్టర్ మంజూరు చేసినా ఇంతవరకు విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయలేదని తెలిపారు. పెనగలూరు మండలం తరుణంపల్లి దళితవాడకు చెందిన మిద్దెల ప్రణీత్ తాను ఎస్సీనని రైల్వేకోడూరు, సంజీవపురంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి సీటు కొరకు ప్రవేశ పరీక్ష రాసి కౌన్సెలింగ్‌కు హాజరయ్యానని, కానీ అడ్మిషన్ రాలేదని, పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చాడు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్‌వో మధుసూదన్‌రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఏడీ సర్వేయర్ భరత్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కిచెన్ గార్డెన్లపై ఎంఈవోల ఆరా

- గార్డెన్లు ఏర్పాటు చేయాలని సూచన



మదనపల్లె మండలం గంగన్నగారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎంను విచారిస్తున్న ఎంఈవో-2 రాజగోపాల్

మదనపల్లె, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను ఆయా మండల విద్యాశాఖాధికారులు సోమవారం తనిఖీ చేసి కిచెన్ గార్డెన్లపై ఆరా తీశారు. పాఠశాలలో పచ్చదనం పెంచడంతో పాటు అక్కడి ఖాళీ ప్రదేశంలో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసి, పండించిన వాటిని అక్కడి మధ్యాహ్నం భోజనం నిర్వహణకు వాడుకోవాల్సి ఉంది. అయితే జిల్లాలో ఆయా మండలాల్లో ఎక్కడా సాగు చేయడం లేదు. దీనిపై ఆదివారం ఆంధ్రజ్యోతిలో 'జాడలేని కిచెన్ గార్డెన్లు' శీర్షికతో కథనం వెలువడింది. దీనికి స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం..ఆయా మండలాల ఎంఈవోలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా మదనపల్లె ఎంఈవోలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్‌లు మండలంలోని 18 పాఠశాలలను తనిఖీ చేశారు. అయితే ఒకటి, రెండు చోట్ల మినహా ఎక్కడా లేవని గుర్తించి, కిచెన్‌గార్డెన్లు కచ్చితంగా నిర్వహించాలని ఆయా పాఠశాలల హెచ్ఎంలకు సూచించారు. మరోవైపు ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.5 వేలను జిల్లాలో చాలామంది ఎంఈవోలు హెచ్ఎం ఖాతాలకు జమ చేయలేదని తెలిసింది. విచారణ నేపథ్యంలో సోమవారం అలాంటి వారంతా అప్రమత్తమయ్యారు. ప్రభుత్వం నుంచి డబ్బులు వచ్చాయని, విచారణకు వస్తే, నగదు రూపంలో ఇప్పటికే ఇచ్చేశారని చెప్పండని కొందరు ఎంఈవోలు ఆయా ప్రధానోపాధ్యాయులను వేడుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరికొందరు ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతల నుంచి కూడా చెప్పించినట్లు సమాచారం.

హత్యాయత్నం కేసులో పదేళ్లు జైలుశిక్ష



పదేళ్లు శిక్ష పడ్డ ముద్దాయి రాజా

మదనపల్లె టౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఒక అమ్మాయి గురించి జరిగిన గొడవలో యువకుడిపై హత్యాయత్నం చేసిన ముద్దాయికి మదనపల్లె 7వ ఏడీజే న్యాయస్థానం న్యాయాధికారి పదేళ్లు జైలుశిక్ష విధించారు. ఏపీపీ జయనారాయణ రెడ్డి కథనం మేరకు చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణానికి చెందిన రాజా అలియాస్ తోటి రాజేష్‌కు ఇస్లాంనగర్‌కు చెందిన ఫారూఖ్‌కు ఒక అమ్మాయి విషయమై గొడవలుండేవి. ఈ క్రమంలో 2022 సంవత్సరం జూన్ 25వ తేదీ రాజా నక్కబండ ప్రాంతంలో ఫారూఖ్‌ను కత్తితో పొడిచి హత్య చేసేందుకు యత్నించాడు. ఈ ఘటనపై పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మదనపల్లె 7వ ఏడీజే కోర్టులో కేసు పూర్వాపరాలు విచారించిన న్యాయాధికారి శ్రీలత ముద్దాయిపై నేరం రుజువు కావడంతో పదేళ్లు జైలుశిక్షతో పాటు రూ.30 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

క్రీడాకారిణికి కృత్రిమ చేయి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్



కృత్రిమ చెయ్యి అమర్చిన శివానితో కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), జూలై 28 (ఆంధ్రజ్యోతి): కుడిచేయి లేకుండా జన్మించిన పారా అథ్లెటిక్ క్రీడాకారిణి శివానికి కృత్రిమ కుడి చేయి అమర్చినట్లు కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ మాట్లాడుతూ మదనపల్లెలోని జవహర్ నవోదయ విద్యాలయ సమితిలో ఇంటర్మీడియట్ చదువుతున్న హెచ్.శివాని దివ్యాంగుల కేటగిరీ పోటీల్లో షాట్‌పుట్, జావెలిన్‌త్రోలో జాతీయ స్థాయి పారా అథ్లెట్‌గా, థాయ్‌లాండ్, దేశంలోని బెంగళూరు, గుజరాత్ లాంటి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడి మూడు బంగారు పతకాలు సాధించి గర్వించదగిన క్రీడాకారిణి అని తెలిపారు. శివాని మాట్లాడుతూ తాను అడిగిన వెంటనే కలెక్టర్ స్పందించి చేసిన ఈ సహాయం వల్ల నా చదువు, క్రీడా జీవితాన్ని సమన్వయం చేసుకుని మరింత మెరుగ్గా రాణిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులకు, సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా పోలీసు శాఖకు అరుదైన గౌరవం

- వేగవంతమైన పాస్‌పోర్ట్‌ల సేవలతో రాష్ట్రంలోనే అగ్రస్థానం



జిల్లాను అగ్రస్థానంలో నిలిపిన పోలీసులను అభినందిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటిటౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసులు గత ఏడాది జూలై నుంచి ఈ ఏడాది జూన్ మధ్య కాలంలో 30 వేలకు పైగా పాస్‌పోర్ట్ దరఖాస్తులను గడువులోపలే అత్యంత వేగవంతంగా విచారణ పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించారు. విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి కె.శివహర్ష చేతుల మీదుగా అన్నమయ్య జిల్లా పోలీసు విభాగం తరపున జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగం సీఐ పి.రాజారమేశ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు మాట్లాడుతూ పాస్‌పోర్ట్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించినందుకు పోలీసు సిబ్బంది కృషికి దక్కిన గౌరవం అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఈ గుర్తింపుతో మరింత ముందుకు సాగుతుందని ఎస్పీ ఆకాంక్షించారు.

జడ్పీటీసీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

ఒంటిమిట్ట, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : ఒంటమిట్ట జడ్పీటీసీ ఎన్నికకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఒంటిమిట్ట జడ్పీటీసీగా ఉన్న ఆకేపాటి అమర్‌నాథరెడ్డి రాజంపేట శాసనసభ్యునిగా ఎన్నిక కావడంతో జడ్పీటీసీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 30 నుంచి ఆగస్టు ఒకటో తేదీ వరకు నామినేషన్‌ల స్వీకరణ, ఆగస్టు 12న పోలింగ్, 14న కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. నోటిఫికేషన్ రావడంతో మండలంలో ఒక్కసారిగా రాజకీయ వేడి ఏర్పడింది.

మదనపల్లె వన్‌టౌన్

సీఐ సస్పెన్షన్

6

ప్రశాంత్‌నగర్‌లో డ్రైనేజీకి భూమి పూజ

- అక్షరమే అండగా..పరిష్కారమే అజెండాకు స్పందన





కదిరి రోడ్డులో డ్రైనేజీ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, చైర్‌పర్సన్ మనూజ, మున్సిపల్ కమిషనర్ ప్రమీల తదితరులు

మదనపల్లె, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్న ఆంధ్రజ్యోతి చేపట్టిన 'అక్షరం అండగా..పరిష్కారమే అజెండగా' అనే నినాదంతో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 28వ తేదీ మదనపల్లె పట్టణం 30వ వార్డు పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో నిర్వహించిన ప్రజావేదికలో ప్రశాంత్‌నగర్‌తో పాటు ఎ.వి.నాయుడు కాలనీ, సప్తగిరినగర్ వాసులు పెద్దసంఖ్యలో పాల్గొని తాము ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రస్తావించారు. నీరుగట్టువారిపల్లె మార్కెట్‌యార్డు ఎగువ ప్రాంతం నుంచి వర్షాకాలంలో వచ్చే వర్షపునీరు ఈ మూడు ఏరియాలను ముంచెత్తుతోందని, సమస్యను పరిష్కరించాలని స్థానికులు సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చారు. వరద నీటిని దారి మళ్లించేందుకు కదిరి రోడ్డు టిప్పుసుల్తాన్ మైదానం నుంచి ప్రశాంత్‌నగర్ ప్రధాన లేన్ వరకు పెద్ద డ్రైనేజీ నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల ప్రతిపాదించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలో 15వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి రూ.1.75 కోట్లతో పెద్ద డ్రైనేజీ, డ్రైనేజీపై స్లాబ్‌తో పాటు అక్కడక్కడా కల్వర్టులు నిర్మించాలని ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం నుంచి పనులు మంజూరు కావడంతో సోమవారం ఎమ్మెల్యే ఎం.షాజహాన్‌బాబాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మనూజ, కమిషనర్ ప్రమీల కలసి పనులకు భూమి పూజ చేశారు. ప్రధాన రోడ్డు వెంబడి విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలువ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్నట్లు గుర్తించి వాటిని మరో చోటికి మార్చాలని ట్రాన్స్‌కో డీఈ గంగాధర్‌ను ఇదివరకే ఆదేశించారు. విద్యుత్ పనులు పూర్తి కాగానే, రెండు మూడు రోజుల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే, కమిషనర్ తెలిపారు. దీంతో స్థానికుల డిమాండ్ నెరవడంతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వరద నీటి మళ్లింపు ప్రక్రియ పూర్తి కానుండటంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఇంతకుమునుపే ఆంధ్రజ్యోతి నిర్వహించిన సమావేశంలో స్థానికులు ప్రస్తావించిన సమస్యలైన శానిటేషన్, వీధి లైట్ల పనులు పూర్తిచేశారు.

రాముడి పట్టాభిషేకం చూతము రారండి..

- నేడు అంకురార్పణ..

మూడు రోజుల పాటు ఉత్సవాలు



వాల్మీకిపురం పట్టాభి రామాలయం

వాల్మీకిపురం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం పట్టణ నడిబొడ్డున వెలసిన పట్టాభిరాముల ఆలయంలో మంగళవారం నుంచి టీటీడీ ఆధ్వర్యంలో పట్టాభిషేక మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయ రాజగోపురం ప్రాంగణం పరిసరాల మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. టీటీడీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పిస్తూ ఆలయం లోపలి భాగంలో చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలతో ముస్తాబు చేశారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, ఆలయంలోని మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవలతో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం సేనాధిపతి ఉత్సవం, కలశ స్థాపన వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ అంకురార్పణకు పట్టాభిషేక మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అర్చకులు కృష్ణమూర్తి, నాగరాజు తెలిపారు.

పట్టాభిషేక మహోత్సవాలు ఇలా..

30వ తేదీ బుధవారం ఉదయం యాగశాల పూజ, 10 గంటలకు స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్‌సేవ, సీతారాముల కల్యాణోత్సవం జరగనున్నాయి. రాత్రి హనుమంత వాహనంపై సీతాలక్ష్మణుల సమేత పట్టాభిరాముడిని పట్టణ పురవీధుల్లో నగరోత్సవం నిర్వహించనున్నారు. 31న గురువారం ఉదయం స్నపన తిరుమంజనం 11 గంటల నుంచి శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం జరగనుంది. రాత్రికి గరుడ వాహనంపై శ్రీపట్టాభిరాముడు పురవీధులలో భక్తులకు దర్శనమివ్వనున్నాడు. పట్టాభిషేక మహోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి.



సీతాలక్ష్మణ సమేత పట్టాభిరాముడు

ప్రజల కోసమే పీజీఆర్ఎస్ కార్యక్రమం

● ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు


దివ్యాంగుడి వద్ద సమస్యను తెలుసుకుంటున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటిటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): పలు రకాల సమస్యలతో వచ్చే ప్రజల కోసమే ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు చెబుతున్న ప్రతి ఒక్క సమస్యను వివరాలతో సహా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కరించమని ఆదేశించారు. బాధితులు చెబుతున్న మాటల్లో వాస్తవికతను దృష్టిలో పెట్టుకుని సమస్యలను పరిష్కరించడంలో వేగం పెంచాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీతనం కలిగి ఉండాలని, ప్రత్యేకించి వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని వారి పరిధిలో గల పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని రైల్వేకోడూరు మండలం సి.కమ్మపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు బాలు కోటేశ్వరరావు (బాబు రాజేశ్వరమ్మ) నడవలేని పరిస్థితిలో తన తల్లి సమస్యను చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్పీ అతని వద్దకు వెళ్లి సమస్యను విన్నారు. అతను ఇచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో అతని సమస్యను పరిష్కరించాలని రాజంపేట ఏఎస్పీని ఆదేశించారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

● డైట్ ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌బాబు


శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డైట్ ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌బాబు

రాయచోటి టౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూల స్తంభాలని డైట్ ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్చన కళాశాలలో ఈ నెల 28 నుంచి 31 వరకు పాఠశాల నాయకత్వ లక్షణాలపై నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ తరగతుల ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారతారని తెలిపారు. ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలన్నారు. అనంతరం డైట్ సీనియర్ లెక్చరర్ నరసింహారెడ్డి, అనంతరం అర్చన విద్యాసంస్థల డైరెక్టర్ పాపిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, అనంతరం సమగ్ర శిక్ష ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ జనార్ధన్‌లు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు వెలుగులు నింపేలా, వారికి సరైన మార్గ నిర్దేశనం చేసేలా ఉపాధ్యాయులు పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ షమీముల్లా, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులు, డైట్ లెక్చరర్ కరీముల్లా, శిక్షణ ఇచ్చే మాస్టర్ ఫెసిలిటేటర్స్, జిల్లాలోని 280 మంది ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదుపు తప్పి ఆటో బోల్తా

● ఒకరికి స్వల్ప గాయాలు


పెద్దవంకలో అదుపు తప్పి బోల్తాపడ్డ ఆటో

సిద్దవటం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భాకరాపేట -సిద్దవటం రహదారి పోలీసు బెటాలియన్ సమీపాన లోకాజ్‌వేపై సోమవారం అదుపు తప్పి ఆటో బోల్తా పడడంతో విజయ్ అనేవ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ బాబు మాట్లాడుతూ గువ్వల చెరువు నుంచి పాలకోవ వ్యాపారం నిమిత్తం సిద్దవటానికి వచ్చామని, తిరుగు ప్రయాణంలో భాకరాపేట సమీపాన బద్వేలు వైపు వెళుతున్న వాహనం అడ్డు రావడంతో తప్పించబోయి అదుపు తప్పి బోల్తాపడిందని తెలిపారు. ఆటోలో ఉన్న విజయ్ అనేవ్యక్తికి స్వల్పగాయాలు కావడంతో స్థానిక ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించామని, ప్రమాదం జరిగిన ఘటనలో ఆటో పాక్షికంగా దెబ్బతినిందని తెలిపారు. ఈ విషయమై ఎస్ఐ మహమ్మద్‌రఫీ మాట్లాడుతూ జరిగిన ఘటనపై విచారిస్తున్నామని, ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు అందలేదన్నారు.

సామాజిక తనిఖీ నిష్పక్షపాతంగా చేయాలి

గుర్రంకొండ, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో కూలీలు చేసిన పనులు, సీసీ రోడ్లు, గోకులాల షెడ్లు, హార్టికల్చర్ పనులను నిష్పక్షపాతంగా తనిఖీ చేయాలని ఎస్ఆర్పీ తిరుమలేష్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సామాజిక తనిఖీ బృందం కోఆర్డినేట్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల పొలాలు, చెరువు పనులు, సీసీ రోడ్లు, గోకులాల షెడ్ల పనులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ మధుబాబు, ఏపీవో జయరామిరెడ్డి పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా మినరల్ వాటర్‌ప్లాంట్స్

- మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వ్యాపారం
- లైసెన్స్‌లు, ఐఎస్ఐ గుర్తింపులు ఉండవు
- నాణ్యతకు తిలోదకాలు...
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం
- విచ్చలవిడిగా వాటర్ బాటిల్స్ విక్రయం
- పట్టించుకోని మున్సిపల్, ప్రజారోగ్యశాఖ అధికారులు


ప్రైవేటు వాటర్ ట్యాంకర్ వద్ద నగదు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్న ప్రజలు



కొత్తపేటలో నూతనంగా వెలసిన ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్

అది అన్నమయ్య జిల్లా కేంద్రం.. అందులోనూ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ. ఇక్కడ గుటగుటా తాగడానికి లీటర్ల కొద్దీ మద్యం దొరుకుతుందేమో కానీ దప్పిక తీర్చుకోవడానికి గుక్కెడు మంచినీళ్లు లభించవు. వెలిగల్లు ప్రాజెక్టు నుంచి రాయచోటి మున్సిపాలిటీకి నీటిని సరఫరా చేసే నీటి పథకానికి నెల నెల లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆ నీరు తాగడానికి పనికిరాకుండా పోతున్నాయి. దీంతో రాయచోటి పట్టణ ప్రజలు దాహార్తి తీర్చుకునేందుకు ప్రతినిత్యం వీధుల వెంబడి వచ్చే మినరల్ వాటర్ ట్యాంకర్‌లను ఆశ్రయించక తప్పడం లేదు.

రాయచోటిటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో మినరల్ వాటర్ ప్లాంట్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఐఎస్ఐ మార్క్ లేకుండా నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నప్పటికీ అటు మున్సిపల్ అధికారులు కానీ, ఇటు ప్రజారోగ్య శాఖ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. జిల్లా కేంద్రంలో వీధివీధికి విచ్చలవిడిగా వెలుస్తున్న వాటర్‌ప్లాంట్ ద్వారా నిర్వాహకులు కోట్లు గడిస్తున్నారు. శుద్ధమైన తాగునీటి జలాలను అందిస్తామని చెబుతూ నీటి వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ఒక్కో వాటర్ క్యాన్ ధర రూ.10-30ల వరకు విక్రయిస్తున్నారు. కేవలం రాయచోటి పట్టణమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం వాటర్ ప్లాంట్ విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. వాటర్ ప్లాంట్స్ నిర్వాహకులు నీటిశుద్ధి కోసం అవగాహన రాహిత్యంతో విపరీతమైన కెమికల్స్ వాడకంతో ప్రజలు అనేక రకాలైన జబ్బులకు గురవుతున్నారు. నాసిరకం ఆక్సిజన్ వినియోగిస్తూ వేల సంఖ్యలో వాటర్ ప్యాకెట్లు, బాటిల్స్ తయారు చేస్తున్నారు. అంతేగాక ఐఎస్ఐ నిబంధన ప్రకారం లైసెన్సులు పొందకుండానే నీటి వ్యాపారాలకు తెరతీస్తున్నారు. ఇలా కేంద్రంలో కనీస నిబంధనలను పాటించకుండా అక్రమంగా మినరల్ వాటర్ ప్లాంట్స్ సుమారు 100కు పైగా ఏర్పాటు చేసి మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తున్నారు.

ఐఎస్ఐ మార్క్ గురించి అడక్కూడదు

సాధారణంగా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహించాలంటే సుమారు అరకోటికి పైగా ఖర్చు అవుతుంది. అయితే ఐఎస్ఐ అనుమతి లేని మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణకు రూ.20 లక్షల లోపే అవుతుంది. గంటకు వెయ్యి లీటర్లు కెపాసిటీతో పనిచేసే ప్లాంట్‌కు ఒక ధర, గంటకు 10 వేల నుంచి 20 వేల లీటర్లు ఉత్పత్తి చేసే ప్లాంట్స్‌కు ఒక ధర నిర్ణయిస్తున్నారు. దీంతో వాటర్ ప్లాంట్ నిర్వాహకులు అధిక శాతం నీటి వ్యాపారం అతి తక్కువ ఖర్చుతో ఐఎస్ఐ మార్కు అనుమతి లేకుండా విచ్చలవిడిగా నీటి వ్యాపారం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు.

నాణ్యత ప్రమాణాలు గాలికి

సాధారణంగా వాటర్ ప్లాంట్‌లో పనిచేసే కార్మికులకు ఆరు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించాల్సి ఉంది. అలాగే నీటిని శుద్ధి చేయాలంటే నీటిని ముందుగా ఇసుక ఫిల్టర్‌లోకి, అనంతరం కార్బన్ ఫిల్టర్‌లోకి పంపాలి. తర్వాత రెండు ఫిల్టర్స్ ద్వారా శుద్ధి చేసి ఆర్‌వో ప్లాంట్‌కు నింపాలి. అక్కడ నుంచి రివర్స్ ఓస్మోసిస్ ద్వారా యూఎస్‌పీ ర్యాంపునకు ఆపై ఫెర్టిలైజేషన్ చేసిన అనంతరం ఓజోనైజేషన్ చేయాలి. అక్కడి నుంచి నీటిని ట్యాంకులకు నింపి అక్కడ 24 గంటల వరకు నిల్వ ఉంచిన తర్వాతే వినియోగించాల్సి ఉంది. అలాగే ప్రతి వాటర్ ప్లాంట్ కేంద్రంలో మైక్రో బయోకెమిస్ట్రీ ల్యాబ్‌తో పాటు ప్లాంట్‌లో ఏసీ ర్యాబ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే రాయచోటి పట్టణంలో ఉన్న ఏ ఒక్క వాటర్ ప్లాంట్‌లో కూడా నియమ నిబంధనలు ఆచరణలకు నోచుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇటువంటి నీటిని తాగితే ప్రజలు మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్స్‌లో నీటి అమ్మకాల నాణ్యతపై దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం

- వాసుబాబు, మున్సిపల్ కమిషనర్, రాయచోటి

రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్స్‌ను ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. పట్టణంలో ప్రభుత్వ వాటర్ ప్లాంట్స్ 9 ఉండగా అందులో మూడు మాత్రమే నడుస్తున్నాయి. మిగిలిన 6 వాటర్ ప్లాంట్స్ రన్నింగ్‌లో లేవు.

ప్రతి పల్లెలోనూ మినరల్ వాటర్ ట్యాంకులు


కోనంపేటలో నిరుపయోగంగా ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్

లక్కిరెడ్డిపల్లె, జూలై 28(ఆంధ్రజ్యోతి): అసలే వర్షాలు లేక గ్రామాల్లో ఉన్న మంచినీటి పథకం బోర్లు ఎండిపోతున్న తరుణంలో ఇదే అదునుగా చేసుకొని ప్రైవేటు మినరల్ వాటర్ యాజమాన్యం ప్రతి పల్లెకు ట్యాంకులు తిప్పుతూ బిందె రూ.10 క్యాన్ రూ.20 వసూలు చేస్తున్నారు. అయితే ఆ వాటర్ పూర్తి స్థాయిలో శుద్ధి చేశారా లేదా అలాగే తీసుకెళ్లి పల్లెలో విక్రయిస్తున్నారా అనే విషయంపై అధికారులు ఏ మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపణలున్నాయి. గతంలో 2016లో ఎంపీ గ్రాంట్ కింద లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో ఆవరణంలో, అలాగే కోనంపేటలో ప్రభుత్వ మినరల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం అవి మూలనపడ్డాయి. ఇదే అదునుగా ప్రైవేటు ప్లాంట్లు వెలిసి అందినకాడికి ప్రజల నుంచి దోచుకుంటున్నారు. లక్కిరెడ్డిపల్లెలో దాదాపు పదిపైనే ప్రైవేటు వాటర్ ప్లాంట్లు ఉన్నా అధికారులు చోద్యం చూస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు శుభ్రమైన నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు, రైతులు

రాజంపేటటౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ వైఖోం నిదియాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో దాదాపు 20వేల ఎకరాలకు పైగా బొప్పాయి సాగు చేస్తున్నారన్నారు. సాగు కోసం రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేశారని, అందుకుతగ్గ ఫలం అందడం లేదన్నారు. రైతులు కల్తీ విత్తనాలు, దళారులతో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అందుకు సబ్‌కలెక్టర్ స్పందిస్తూ మార్కెటింగ్ హార్టికల్చర్ ఇండస్ట్రియల్ అధికారులతో సమావేశమై న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్, రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా నాయకుడు మణి, కోటయ్యనాయుడు, డి.గిరిబాబురాజు, పెంచల్‌రెడ్డి, శివక్రిష్ణచౌదరి, విశ్వనాథ్‌రెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

పెట్టుబడుల కోసమే సీఎం పర్యటన

● రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): పెట్టుబడుల కోసమే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదేళ్ల రాష్ట్రాన్ని దోచుకొని పారిశ్రామికీకరణ అనే పదమే రాష్ట్రంలో వినపడకుండా చేసి ప్రజల జీవనోపాధిని వైసీపీ నేతలు దెబ్బతీశారన్నారు. దెబ్బతిన్న ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకే ఆయన పర్యటిస్తున్నారని తెలిపారు. పేదల భూములు దోచుకోవడానికి వైసీపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొస్తే, సీఎం చంద్రబాబు అంతర్జాతీయ కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. పారిశ్రామికవేత్తలకు విశ్వాసం, నమ్మకం కల్పించి రాష్ట్రానికి సీబీఎస్ పరిశ్రమలు తెస్తుంటే వైసీపీ భవిష్యత్ చీకటి మయం అవుతుందనే భయంతో తాడేపల్లి ప్యాలెస్ నేతలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారన్నారు. చంద్రబాబు కృషితో రాష్ట్రానికి పరిశ్రమలు రావడంతో వాటిని ఆపేందుకు జగన్‌రెడ్డి కుట్రలు పన్నుతున్నారన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల మినహా మరే ఇతర సంస్థలకు కూటమి ప్రభుత్వం ఎకరా రూ.99 పైసలకే ఇవ్వలేదన్నారు. కంపెనీలకు భూకేటాయింపులపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉర్సా డేటా సెంటర్‌కు ఎకరా రూ.55 లక్షలు, ఐటీ ఆఫీస్‌కు ఎకరా రూ.ఒక కోటి చొప్పున భూమి కేటాయించామన్నారు.

ఐదేళ్ల జగన్‌రెడ్డి అసమర్థ పాలన వలన ఎఫ్‌ఐల్లో దేశంలో ముందుండాల్సిన రాష్ట్రం రూ.6,808.20 కోట్లతో అట్టడుగుకు చేరిందన్నారు. కోర్టు పర్మిషన్ తీసుకొని మరీ సతీ సమేతంగా ప్రత్యేక విమానంలో దావోస్ పర్యటనకు పెట్టుబడుల కోసం అని చెప్పి ప్రజాధనంతో జగన్‌రెడ్డి ఫ్యామిలీ టూర్ వేశారని విమర్శించారు.

హార్సిలీహిల్స్‌లో కొండచిలువ


ఘాట్‌రోడ్డులో కొండచిలువను రోడ్డు దాటిస్తున్న దృశ్యం

బి.కొత్తకోట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ ఘాట్‌రోడ్డులో ఓ కొండ చిలువ ప్రత్యక్షమైంది. ఘాట్‌రోడ్డులోని గంగోత్రి కొలను సమీపంలోని మలుపులో దీన్ని పర్యాటకులు గమనించారు. చిన్నపాటి జంతువులను మింగి ఎగువ భాగంలోంచి రోడ్డుపైకి వచ్చింది. కడుపు బరువైన కారణంగా రోడ్డుకు ఆనుకొని వున్న పిట్టగోడను దాటి దిగువ భాగంలోకి వెళ్లలేకపోయింది. విషయం తెలియడంతో పలువురు సంఘటనా స్థలంలో గుమికూడారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఇంతలో కొండపై నివాసం వుంటున్న దేవదాసు అనే వ్యక్తి ధైర్యం చేసి ఓ కర్ర సాయంతో కొండచిలువను పిట్టగోడ దాటించాడు. దీంతో ఆ పాము సురక్షితంగా అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. కొండచిలువను కాపాడిన దేవదాసును అటవీశాఖ అధికారులతో పాటు పలువురు అభినందించారు.

విషద్రావణం సేవించి వీఆర్‌ఏ మృతి

ఓబులవారిపల్లె, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొర్లకుంట గ్రామ పంచాయతీకి చెందిన వీఆర్‌ఏ ఓబులవారిపల్లె రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఉన్న పొలాల దగ్గర మృతి చెందినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. చీర్ల కృష్ణయ్య(65) కొర్లకుంట వీఆర్‌ఏ గత రెండు రోజులుగా కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో విషద్రావణం తాగి మృతిచెందడంతో వారు లబోదిబోమంటున్నారు. కాగా అతనికి భార్య, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

పెంచలోరి నిత్యాన్న పథకానికి విరాళం


ఆలయ అధికారులకు నగదు అందజేస్తున్న దృశ్యం

రాపూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పెంచలకోనలో భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్న పథకానికి రైల్వే కోడూరుకు చెందిన నాలబాల ఆనంద్‌కుమార్, రోహిణీలత దంపతులు సోమవారం రూ. 1,18,000 దేవస్థానం సిబ్బందికి అందించారు. అనంతరం దాతలకు ఆలయ అధికారులు మూడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలికిరి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఆఫ్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.అంజలీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బి.కాం జనరల్, బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ బాటనీ కోర్సుల్లో ప్రవేశాలకు అవసరమైన దరఖాస్తులు కళాశాలలోనే అందుబాటులో వున్నాయని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తయిన అర్హత కలిగిన విద్యార్థినులు వెంటనే దరఖాస్తులు పంపుకోవచ్చని వివరించారు.

దూసుకొచ్చిన మిల్లర్.. విరిగిన కాలు


కాలువిరిగిన బాలిక నందిత

బి.కొత్తకోట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కాంక్రీట్ మిల్లర్ మీదకు దూసుకురావడంతో ఓ బాలిక కాలు విరిగిన సంఘటన సోమవారం బి.కొత్తకోటలో జరిగింది. పట్టణంలోని బైపాస్‌రోడ్డు ఎస్సీ కాలనీకి చెందిన రామాంజులు కుమార్తె నందిత(11) ఉదయం స్కూలుకు వెళ్లేందుకు రోడ్డుపై నడుచుకుంటూ వెళుతోంది. అదే సమయంలో తన ముందు ఓ కాంక్రీటు మిల్లర్‌ను ఈడ్చుకుంటూ కూలీలను ఎక్కించుకుని ఓ టెంపో వెళుతోంది. కాగా ప్రమాదవశాత్తు మిల్లర్‌కు కట్టిన తాడు తెగిపోయింది. దీంతో ఆ మిల్లర్ వెనక్కు వచ్చి నందితను ఢీకొనడంతో ఆ బాలిక కిందపడిపోయింది. మిల్లర్ కాలు మీద వెళ్లడంతో కాలు నుజ్జునుజ్జయింది. దీంతో కుటుంబీకులు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమచికిత్స అనంతరం మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అంకిశెట్టిపల్లె నల్లగుట్టను పరిరక్షించండి

● పాడి రైతుల ఆవేదన


నల్లగుట్టను కాపాడాలని సబ్‌కలెక్టర్‌కు విన్నవిస్తున్న అంకిశెట్టిపల్లె గ్రామస్థులు

మదనపల్లెటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకిశెట్టిపల్లె నల్లగుట్టను ఆక్రమణల నుంచి పరిరక్షించాలని అంకిశెట్టిపల్లె, వేంపల్లె గ్రామాల రైతులు సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు విన్నవించారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్‌తో రెండు గ్రామాల రైతులు మాట్లాడుతూ అంకిశెట్టిపల్లె శివారులో 75 ఎకరాల విస్తీర్ణంలో నల్లగుట్ట వుందన్నారు. అనాధిగా ఈ గుట్టలోకి పశువులు తోలుకుని మేత మేపుకుంటున్నామన్నారు. అలాగే ఇదే గుట్ట పేట్లో గంగమ్మ దేవతను ప్రతిష్ఠించి ప్రతిఏటా గంగ జాతర నిర్వహిస్తున్నామన్నారు. ఈ గుట్టలో శీతాఫలం, పలురకాల పండ్లు కోసుకుని ఎస్టీలు, ఎస్సీ, బీసీలు జీవనాధారంగా బతుతుకున్నారని తెలిపారు. కొంత కాలంగా కొందరు నల్లగుట్టలో బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేస్తుండగా గ్రామసభ నిర్వహించి, ప్రజలందరం వ్యతిరేకించామన్నారు. తాము బుద్ధ ప్రార్థనలకు వ్యతిరేకం కాదని, తమ జీవనాధారం అడ్డంకిగా వున్న అంశాలపైనే వ్యతిరేకిస్తున్నామన్నారు. దీనిపై విచారించి నల్లగుట్టను పరిరక్షించి గ్రామస్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకిశెట్టిపల్లె సర్పంచ్ శరత్‌రెడ్డి, ఎం.రమణ, ఎం.సుధాకర్, కె.వెంకటరమణ, ఎం.రమణనాయక్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు 83 అర్జీలు

పీజీఆర్ఎస్ కార్యక్రమానికి డివిజన్ నలుమూలల నుంచి 83 మంది అర్జీలు వచ్చాయి. సోమవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో బీఎస్ఎస్ అధ్యక్షుడు పునీత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మదనపల్లె ప్రభుత్వాస్పత్రిలో రోగులకు చికిత్స చేయకుండా ప్రైవేటు ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారని సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పీటీఎం మండలంలోని వ్యాసరాయస్వామి ఆలయ భూములను వీఆర్‌వో అక్రమంగా కొందరు భూస్వాములకు ఆన్‌లైన్ చేయిస్తున్నారని లక్ష్మన్న ఫిర్యాదు చేశాడు. వీటితో పాటు ఎక్కువగా భూ వివాదాలు, సర్వే సమస్యలపైనే వినతులు వచ్చాయి. వీటిని వారం రోజుల్లోగా విచారించి బాధితులకు సమాధానం పంపాలని సంబంధిత అధికారులను సబ్‌కలెక్టర్ ఆదేశించారు.

మదనపల్లె సీఐ ఎరిషావలి సస్పెన్షన్?

మదనపల్లె, జూలై 28 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అలసత్వం వహించారని మదనపల్లె వన్‌టౌన్ సీఐ ఎరిషావలిని సస్పెండ్ చేస్తూ సోమవారం డీజీపీ హరీశ్‌కుమార్ గుప్త ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లె సమీపంలోని నల్లగుట్టపై ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధుడి విగ్రహం తలను గుర్తు తెలియని వ్యక్తులు నరికిన విషయం తెలిసిందే. దీనిని నిరసిస్తూ నిందితులను అరెస్టు చేయాలంటూ బాస్ అధినేత, పీటీఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వన్‌టౌన్ సమీపంలోనే అరగుండు, అరమీసంతో నిరసన తెలిపారు. ఇందులో ఆందోళనకారులను కట్టడి చేయడంలో సీఐ ఎరిషావలి విఫలమయ్యారని పోలీసు పెద్దలు భావించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు సమాచారం వెళ్లడంతో సీఐని సస్పెండ్ చేస్తూ డీజీపీ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

వ్యక్తిని కాపాడిన పోలీసులు

సిద్దవటం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం గ్రామనివాసి ఖాజాపీర్ అనే యువకుడు సోమవారం రాత్రి స్థానిక పెన్నానది వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తూ నదిలో పడ్డాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పెన్నానదిలోకి గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టి యువకుడిని క్షేమంగా వెలికితీశారు. ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ పెన్నానది వద్దకు ఎవరూ వెళ్లవద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా వెళ్లడం సరికాదన్నారు.

'కమిటీ నిబంధనలు పాటించాలి'

గుర్రంకొండ, జూలై 28(ఆంధ్రజ్యోతి): గుర్రంకొండ మార్కెట్ యార్డులో వ్యాపారులు కమిటీ నిబంధనలను పాటించాలని వైస్ ఛైర్మన్ నౌషాద్‌అలీ అన్నారు. సోమవారం గుర్రంకొండ మార్కెట్ యార్డులో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి చిన్న క్రేట్‌లను అమలు చేయాలని సూచించారు. అలాగే వేలంలో పాడిన ధరనే రైతులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బయ్యారెడ్డి,బాబాజాన్, కార్యదర్శి కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకాంక్ష జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్



మాట్లాడుతున్న 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్

కడప కలెక్టరేట్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): భౌగోళిక పరిస్థితుల వల్ల వెనుకబడిన జిల్లాలను ఆకాంక్షిత జిల్లాలుగా కేంద్రం గుర్తించిందని, ఆయా జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని రాష్ట్ర 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ఆకాంక్షిత జిల్లాల అంశంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాలో కడప జిల్లాలోని జమ్మలమడుగు, చింతకొమ్మదిన్నె మండలాలను ఎంపిక చేశారన్నారు. ప్రధాని మోదీ సంకల్పం వికసిత్ భారత్ సాధించాలన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర 2047 సాధనకు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పథంలో నడపడం జరుగుతోందన్నారు. ఆరోగ్యం, పోషకాహారం, విద్య, మౌలిక సదుపాయాలు, వ్యవసాయానికి సంబంధించిన 49 సూచికలతో డాష్ బోర్డు ద్వారా రియల్ టైమ్ పురోగతిని ట్రాక్ చేయడం ఆకాంక్షిత జిల్లా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన ఆకాంక్షిత జిల్లా విధానం సఫలీకృతం అవుతోందనడానికి వైఎస్సార్ కడప జిల్లా సాధించిన ఫలితాలే నిదర్శనమన్నారు. 2019-24 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో కేంద్ర ప్రాయోజిత పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు పెట్టడంలో విఫలమైందన్నారు. దీంతో ఆశించిన ప్రగతిని సాధించే విషయంలో వెనుకబడిందనారు. 2024లో డబుల్ ఇంజన్ సర్కారు మ్యాచింగ్ గ్రాంట్ పెట్టడం, సకాలంలో పేదలకు విద్యకు సంబంధించిన అవసరాలపైన స్పందించడం, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడం, మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల జిల్లాలో ఇపుడిప్పుడే సానుకూల ఫలితాలు రాబట్టడం జరుగుతోందన్నారు. ఆరోగ్యం, పోషకాహారం, మాతా శిశు మరణాలు, పిల్లల ఆరోగ్యం, ఇతర ఆరోగ్య, పోషకాహార సూచికలకు సంబంధించి 2025 మార్చి నాటికి 35వ స్థానానికి చేరుకుందన్నారు. విద్య, వ్యవసాయం, ఆర్థిక చేయూత, మౌలిక సదుపాయాలు లాంటి 5 అంశాలలో రాష్ట్రంలో పురోగతి సాధించే దిశగా సత్ఫలితాలను ఇస్తోందన్నారు. ఇప్పటి వరకు ఆకాంక్షిత జిల్లా వైఎస్సార్ కడప జిల్లాకు రూ.11.01 కోట్లు నిధులు అందాయన్నారు. వినియోగానికి రూ.10.32 కోట్లు, నిల్వ నిధులు రూ.6.9 కోట్లు కాగా రూ.93 లక్షల పనులు రద్దు చేయడం జరిగిందన్నారు. కొత్తగా వచ్చిన నిధులు రూ.5కోట్లతో కలిపి జిల్లా కేంద్రంలో నిల్వ ఉన్న నిధులు రూ.6.62 కోట్లు అని 20 సూత్రాల చైర్మెన్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీవో హజరత్తయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైవీయూలో ఇంటర్వ్యూలు

కడప ఎడ్యుకేషన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): యోగి వేమన యూనివర్సిటీ పీజీ కళాశాలలోని ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ విభాగానికి గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కోసం ఈనెల 31వ తేదీ ఉదయం 10గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ తెలిపారు. మైక్రోబయాలజీలో పీహెచ్‌డీ, నెట్/స్లెట్ అర్హత కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హత ప్రమాణాలు ఉన్న ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, సంబంధిత ఇరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా ప్రిన్సిపాల్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఒక పోస్టుమాత్రమే ఖాళీఉందన్నారు.

చెర్లోపల్లె ఎంపీటీసీ మృతి



పెండ్లిమర్రి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెర్లోపల్లె ఎంపీటీసీ, యాదవాపురం గ్రామానికి చెందిన ఆదిమూలం కృష్ణయ్య (78) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఉదయాన్నే ఛాతిలో నొప్పిగా ఉందని చెప్పడంతో కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎంపీటీసీగా ఎన్నికయ్యాడు. ఇతనికి భార్య వెంకట సుబ్బమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత



మొక్కలు నాటుతున్న అధికారులు

● డీఆర్‌వో విశ్వేశ్వరనాయుడు

కడప(వినాయకనగర్), జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీఆర్‌వో, రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేక అధికారి విశ్వేశ్వర్‌నాయుడు పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కడప నగరంలోని చెమ్ముమియాపేట జెడ్పీ బాలుర హైస్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్వేశ్వరనాయుడు, స్టెప్ సీఈఓ సాయిగ్రాస్‌లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పెద్దవి చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రతి విద్యార్థి మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, తద్వారా భవిష్యత్ తరాల వారికి మేలు చేసిన వారవుతారన్నారు. అనంతరం ప్రతి విద్యార్థికి ఒక మొక్క పంపిణీ చేసి.. వాటిని ఇంటి వద్ద నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి.సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవి, పీడీ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

● అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాశ్‌బాబు

కడప క్రైం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయాలని అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాశ్‌బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసుకాన్ఫరెన్స్ హాలులో అదనపు ఎస్పీ సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో అదనపు ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ అబ్దుల్‌కరీం, మహిళా పీఎస్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచారం కేసులో మహిళకు ఏడేళ్లు జైలు శిక్ష

ప్రొద్దుటూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): వ్యభిచారం నిర్వహిస్తున్న కేసులో షేక్ హసీనా అలియాస్ బీబీ అనే మహిళకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.12వేల జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఫైజున్నీసా సోమవారం తీర్పు ఇచ్చారు. 2015 జూలై 25న వసంతపేటలోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో అప్పటి ఒన్‌టౌన్ సీఐ మహేశ్వరరెడ్డి దాడి చేసి షేక్ హసీనా అనే మహిళతో పాటు ఇల్లూరు మల్లికార్జునరెడ్డిలను అరెస్టు చేసి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టుకు పంపించారు. జూలై 28న విచారణ జరిపి ఏ1 నిందితురాలు షేక్ హసీనాపై నేరం రుజువు కావడంతో ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.12వేల జరిమానా విధించారు. రెండవ నిందితుడు ఇల్లూరు మల్లికార్జునరెడ్డిని నిర్ధోషిగా పరిగణించి విడుదల చేశారు. ఈ కేసులో అడిషనల్ పీపీ బి.రాంప్రసాద్‌రెడ్డి వాదనలు వినిపించారు.

పెళ్లి చేసుకుంటానని మోసం.. యువతి ఆత్మహత్యాయత్నం

ప్రొద్దుటూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని ఓ యువతిని మోసం చేయడంతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురై యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. ప్రొద్దుటూరు మండలం కాల్వకట్ట వీధికి చెందిన మహేశ్వరరెడ్డి అనే వ్యక్తి ఓ అమ్మాయి 2018 నుంచి ప్రేమించుకుంటున్నారు. 2019లో పెళ్లి చేసుకుంటానని చెప్పి.. అప్పటి నుంచి ఆ అమ్మాయితో సహజీవనం చేస్తున్నాడు. పెళ్లి గురించి ఆ అమ్మాయి ఎప్పుడు ప్రస్తావించినా చేసుకుంటానని చెప్పి వాయిదాలు వేస్తూ వచ్చాడు. ఇటీవల ఆ అమ్మాయి గర్భం దాల్చింది. దీంతో బలవంతంగా గర్భం తీయించాడు. ఈ వ్యవహారం అబ్బాయి తల్లిదండ్రులకు తెలియడంతో వారు ఆ అమ్మాయికి ఫోన్ చేసి దారుణంగా తిట్టారు. ఈ విషయం మహేశ్వరరెడ్డికి చెప్పగా.. నిన్ను పెళ్లి చేసుకోను ఏమి చేసుకుంటావో చేసుకోఅని బెదిరించాడు. దీంతో మనస్థాపం చెందిన ఆ యువతి ఈనెల 20వ తేదీ యాసిడ్‌తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రూరల్‌పోలీసులు మహేశ్వరరెడ్డి, అతని తల్లి సావిత్రి, తండ్రి దస్తగిరిరెడ్డి, మామ రాజేశ్వరరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి

మైదుకూరు రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన నల్లమారు నాగభూషణం (48) అతిగా మద్యం తాగి డీహైడ్రేషన్‌కు గురై సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నాగభూషణం జీపు డ్రైవర్‌గా పనిచేస్తు మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం రాత్రి అతిగా మద్యం తాగి స్థానిక కడప రోడ్డులో రోడ్డు పక్క నిద్రపోయి.. అక్కడే డిహైడ్రేషన్‌కు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య ఓబులమ్మ ఉన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్.. ముగ్గురు అరెస్టు

వల్లూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు... గోటూరు పొలాల సమీపంలో అక్రమంగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలను కొనసాగుతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందిని అప్రమత్తం చేసి దాడులు నిర్వ హించామన్నారు. తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 18,500 నగదు, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చేనేతల సమస్యలపై కలెక్టర్ ఆరా



చేనేత కార్మికులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే ఆది, భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మండలం గూడెం చెరువు రాజీవ్‌నగర్ కాలనీలోని మోరగుడి చేనేత కాలనీలో సోమవారం కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి పర్యటించారు.

ఈ సందర్భంగా చేనేత కార్మికుల సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం మగ్గాలు నేస్తున్నారా.. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు చేనేత కార్మికులు తమకు గుంత మగ్గం ఉందని, తమను చిన్న చూపు చూస్తున్నారని, పనులు అంతంత మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి చేనేతలతో మాట్లాడుతూ గతంలో తాను ఇళ్లు ఇప్పించామని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సాయిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య బీమా విషయంలో వృద్ధుల అనాసక్తి'

కడప సెవెన్ రోడ్స్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య బీమా పొందేందుకు వృద్ధులు తగినంత శ్రద్ధ చూపించడం లేదని లాన్సెట్ అధ్యయన ప్రధాన రచయిత, ఎల్వీ ప్రసాద్‌నేత్ర వైద్యశాల కన్సల్టెంట్ నేత్ర వైద్యులు డాక్టర్ బ్రిజేష్ టక్కర్, మరో అధ్యయన రచయిత డాక్టర్ రాజ్ నారా యణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎల్‌వీపీ ఈఐలో సోమవారం విడుదల చేసిన లాన్సె ట్ పరిశోధన ఫలితాలపై వారు మాట్లా డుతూ భారతదేశంలో క్యాటరాక్ట్ (కంటి శుక్లాలు) శస్త్ర చికిత్స చేయించుకున్న ప్రతి 20 మంది వృద్ధులలో కేవలం ముగ్గురు మాత్రమే ఆరోగ్య బీమా కలిగి ఉన్నట్లు ప్రముఖ వైద్య పత్రిక లాన్సెట్ పరిశోధన వెల్లడించిందన్నారు.

ఆరోగ్య బీమా తగినంత కవరేజ్ ఉన్నప్పుడు మాత్రమే మెరుగైన చికిత్సలు ద్వారా మంచి దృష్టి ఫలితాలను అందించేందుకు వీలవుతుందని తమ అధ్యయనం తెలుపుతుందన్నారు. 70ఏళ్ల పైబడిన సాధారణ క్యాటరాక్ట్ శస్త్రచికిత్స చేయించుకున్న దేశంలోని నాలుగు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక) నిర్వహించగా 38,387 మంది రోగులలో కేవలం 16.07శాతం మంది మాత్రమే ఏదోక రకమైన బీమా కవరేజ్ కలిగి ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐఆర్, డీఏలను వెంటనే ప్రకటించాలి



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి

ప్రొద్దుటూరు టౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యం, మధ్యంతర భృతిని త్వరగా ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు విడతల కరువు భత్యం ప్రకటించిందని, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతల కరువు భత్యాన్ని ఇంతవరకు ప్రకటించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై నుంచి 12వ పీఆర్సీ అమలు చేయాల్సి ఉండగా ఇంతవరకు దాని ప్రస్తావనే లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పీఆర్సీ కమిషన్‌ను నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ఇవ్వాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన 11వ పీఆర్సీ బకాయిలు, కరవు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాగరాజు, సుబ్బారెడ్డి, క్రిష్ణయ్య, అబ్దుల్‌ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలతో పెరిగిన పోలింగ్ బూత్‌లు

పులివెందుల రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పులివెందుల నియోజకవర్గంలో ప్రభుత్వ ఆదేశాలతో పోలింగ్ బూత్‌లు పెరిగినట్లు తహసీల్దార్ నజీర్ అహ్మద్ తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి.. మారిన పోలింగ్ బూత్‌లు, పెరిగిన పోలింగ్ బూత్‌ల గురించి వివరించారు. పులివెందులలో వార్డ్ నెంబర్ 16, 26, 33, 32, (13,14,15), 15, 12తో పాటు వేంపల్లెలోని రామాలయం వద్దనున్న పోలింగ్ కేంద్రాలలో 1200పైగా ఓటర్లు ఓటు వేసేవారన్నారు. ఇపుడు వాటిని విభజించి ఆయా పోలింగ్ కేంద్రాల సమీపంలోనే 8 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 301 పోలింగ్ కేంద్రాలు ఉండగా పెరిగిన వాటితో 309 పోలింగ్ కేంద్రాలు అయ్యాయన్నారు. అలాగే శిథిలావస్థకు చేరిన పోలింగ్ కేంద్రాలు, మరమ్మతులకు గురైన పోలింగ్ కేంద్రాలను మార్చడం జరిగిందన్నారు. సింహాద్రిపురం మండలంలో సింహాద్రిపురంలో 2, కోవరంగుట్టపల్లెలో 2, అంకాళమ్మగూడూరులో 1, పులివెందుల మున్సిపాలిటీలోని యర్రగుడిపల్లె, చక్రాయపేట మండలంలోని కె.రాజుపల్లెలో పోలింగ్ కేంద్రాలను అతిసమీపంలో మార్చడం జరిగిందన్నారు. అలాగే సింహాద్రిపురం మండలంలో పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించిన నేపథ్యంలో అదే ప్రాంతంలోనే మూడు పోలింగ్ కేంద్రాల పేర్లు మార్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీటీ వెంకటరెడ్డి, ఆర్ఐ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

కొండపేటలో చోరీ

బంగారు నగలు, నగదు అపహరణ



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు, డాగ్‌స్క్వాడ్

చెన్నూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు చొరబడి బంగారుతో పాటు నగదు చోరీ చేసిన ఘటన చెన్నూరు మండలం కొండపేటలో జరిగింది. బాధితుడు పోలీసులకు తెలిపిన వివరాల మేరకు.. కొండపేటకు చెందిన సురేంద్ర ఇంటిలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రూ.2.10 లక్షల నగదుతో పాటు రెండు ఉంగరాలు, రెండు జతల మాటీలు, జత చెంప సవరాలు, రెండు జతల కమ్మలు చోరీ చేశారు. ఈ మేరకు సీఐ క్రిష్టారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్రాహ్మణవీధిలో చోరీ

కడప క్రైం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కడప నగరం బ్రాహ్మణ వీధిలో ఓ రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. వన్‌టౌన్ పోలీసుల వివరాల మేరకు పద్మజ అనే రిటైర్డ్ ఉద్యోగి ఆదివారం కుటుంబ సభ్యులతో టౌన్‌కు వచ్చింది. తిరిగి ఇంటికి వెళ్లి చూడగా గుర్తు తెలియని దొంగ ఇంట్లోని బీరువాలో ఉంచిన 7తులాల నగలను అపహరించినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.


తప్పిపోయిన మహిళ ఆచూకీ లభ్యం



ఆచూకీ లభ్యమైన మహిళను చూపుతున్న ఎస్ఐ తిమోతి

కలసపాడు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ముదిరెడ్డిపల్లె గ్రామా నికి చెందిన షేక్ మస్తాన్ బీబీ అనే మహిళ ఆచూకీ లభించినట్లు ఎస్ఐ తిమోతి తెలిపారు.

ఈనెల 21వ తేదీ ఇంటి నుంచి వెళ్లిపోయి అదృశ్యమైన ఆమె హైదరాబాద్‌లోని బంధువుల వద్ద ఉంటూ అక్కడ పనికి వెళ్తున్నట్లు ఫోన్ ద్వారా గుర్తించామన్నారు. పోను సిబ్బంది అక్కడకు వెళ్లి ఆమెను తీసుకువచ్చి సోవవారం బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.



10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్

ఒకే సం.లో డిస్‌కంటిన్యూ విద్యార్థులకు 10th, ఇంటర్, డిగ్రీ, P.G., Diploma, B.Tech., BCA, MCA, MBA. పాసయ్యే చాన్స్ కలదు. కడప. సెల్ : 75694 70023

AJC-245178

WANTED TEACHERS

Physical Science-1 Personal Assistant-1 Receptionist-1 Contact : Cell Nos.: 9154944970, 9154944955

AJC-245412

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.

AJA- 237932

CHANGE OF NAME

I,Utukuru Subhadra W/o Late Utukuru Chandrasekhar (Old Name) R/o Chiyyavaram, Railway Koduru, Cuddapah Dt, AP-516101. I Have Changed My Name To KONDETI SUBHADRA W/o Late Utukuru Chandrasekhar (New Name). Henceforth I Will Be Known As KONDETI SUBHADRA.

AJT - 1486

యూనిట్ కార్యాలయం

9985411183
9985411189

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

గండికోట నుంచి 5వేల క్యూసెక్కుల నీరు విడుదల


కొండాపురం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టు నుంచి మైలవరం జలాశయానికి సోమవారం 5000 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు ఈఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. ఆదివారం 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, సోమవారం 5000 క్యూసెక్కులకు పెంచామన్నారు. మైలవరం రైతుల అవసరాల దృష్ట్యా 2 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు ఈఈ తెలిపారు. అదేవిధంగా జీఎన్ఎస్ఎస్ మెయిన్‌కెనాల్‌కు 150 క్యూసెక్కులు, పైడిపాలెం రిజర్వాయిర్‌కు 330 క్యూసెక్కులు, తాగునీటి అవసరాల దృష్ట్యా 20 క్యూసెక్కుల నీటిని వదులుతున్నామన్నారు. ప్రస్తుతం గండికోట ప్రాజెక్టులోకి వచ్చే ఇన్‌ఫ్లో లేదని ఈఈ తెలిపారు. ప్రస్తుతం గండికోట ప్రాజెక్టులో 13.7 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా గండికోట ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 26.85 టీఎంసీలు.

పైడిపాలెం రిజర్వాయర్‌కు...

గండికోట ప్రాజెక్టు నుంచి పైడిపాలెం రిజర్వాయిర్‌కు సోమవారం నీటిని విడుదల చేశారు. గండికోట ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్ వద్ద తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ చైర్మెన్ మారెడ్డి జోగిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మోటర్లు ఆన్‌చేసి నీటిని విడుదల చేశారు. పంప్‌హౌస్ నుంచి మూడు మోటర్ల ద్వారా 330 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతం రైతుల అవసరాల దృష్ట్యా నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలోని రైతులకు ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జలవనరులశాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



గండికోట పంప్‌హౌస్ వద్ద పూజలు నిర్వహిస్తున్న తుంగభద్రప్రాజెక్టు హైలెవల్ కెనాల్ చైర్మెన్ మారెడ్డి జోగిరెడ్డి



గండికోట ప్రాజెక్టు నుంచి మైలవరానికి విడుదలవుతున్న నీళ్లు

ప్రభుత్వ వైద్యశాల స్థలం అన్యాక్రాంతం

● అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం

సిద్దవటం, జూలై 28 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ వైద్యశాల అన్యాక్రాంతమైంది. సిద్దవటం మండలం శాఖరాజుపల్లె రెవెన్యూ గ్రామంలో సర్వేనంబరు 425లో 10.14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండేది. ఆ భూమిని 425/1లో 5.07 ఎకరాలు, 425/2లో 5.07 ఎకరాలు ఉండేటట్లు విభజించారు. 425లోని 5.07 ఎకరాలను మాధవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించారు. 1994లో రెండెకరాల స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి మధ్యలో ఆసుపత్రి భవనం నిర్మించారు. మిగిలిన మూడెకరాల స్థలంలో వైద్య సిబ్బందికి నివాస గృహాలకు ఉంచారు. కాగా గత వైసీపీ పాలనలో ఆసుపత్రి వెనుక భాగంలో జగనన్న కాలనీ గృహాలు నిర్మించారు. ఆసుపత్రి ప్రహరీ పక్కన జగనన్న కాలనీకి వెళ్లడానికి మట్టిరోడ్డు వేశారు. మిగిలిన స్థలాన్ని స్థానిక వైసీపీ నాయకులు ఆక్రమించి బినామి పేర్లతో కాజేశారు. కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టి ప్రభుత్వ ఆసుపత్రి స్థలాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.



ఆక్రమణకు గురైన ప్రభుత్వ వైద్యశాల స్థలం

ఆసుపత్రి స్థలంపై విచారణను అడ్డుకున్నారు



గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఆసుపత్రి స్థలం అన్యాక్రాంతంపై అధికారులకు విచారణ చేపట్టాలని అర్జీలు సమర్పించాం. అయితే స్థానిక వైసీపీ నాయకులు ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకుని విచారణ జరపకుండా అడ్డుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చొరవ చూపి ఆసుపత్రి స్థలాన్ని కాపాడాలి.

- శ్రీనివాసులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, మాధవరం

ఇటీవలే తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టా



సిద్దవటం మండల తహసీల్దారుగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించాను. మాధవరం ప్రైమరీ హెల్త్‌సెంటర్‌కు సంబంధించిన స్థలంపై మాకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. ఫిర్యాదులు వస్తే అన్యాక్రాంతంపై వేగవంతంగా విచారణ చేపడతాం.

- ఆకుల తిరుమలబాబు, తహసీల్దారు, సిద్దవటం



తహసీల్దారుకు ఫిర్యాదు చేస్తున్న డాక్టర్ శివకుమార్

ఆసుపత్రి స్థలంపై విచారణ చేపట్టండి

సిద్దవటం, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాధవరం గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థలాన్ని సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని సోమవారం తహసీల్దారు తిరుమలబాబుకు వైద్యాధికారి శివకుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ సర్వే నెంబరు 425/1 శాఖరాజుపల్లి రెవెన్యూ పొలంలో హద్దులు ఏర్పాటు చేసి స్థలాన్ని నిర్ధారణ చేయాలని కోరారు. ఆసుపత్రి డెవలప్‌మెంట్ చైర్మన్ సామా శ్రీనివాసులు, టీడీపీ నేత బొడిచర్ల శ్రీనివాసులు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై మురుగు నీటితో ఇక్కట్లు



పట్టణంలోని నరసరాంపేటలో రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీరు

రైల్వేకోడూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): రైల్వేకోడూరు పట్టణంలోని నరసరాంపేటలో రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తోంది. దీంతో పాదచారులు పలు ఇక్కట్లు పడుతున్నారు. ఇళ్ల నుంచి మురికి నీటిని రోడ్లపైకి వదులుతున్నారు. నరసరాంపేటలో సుమారు వంద కుటుంబాలు ఉన్నాయి. గతంలో నరసరాంపేటలో అన్ని వీధులకు సిమెంట్ రోడ్లు వేశారు. సుమారు 5 నుంచి 6 వీధులు ఉన్నాయి. ఈ ప్రాంతం పక్కనే గుంజననది ఉంది. నదిలోకి మురికి నీటిని వదులుతున్నారు. ప్రజలు రోడ్ల పైకి మురికి నీటిని వదలడంతో దారిన పోయేవారు ఇబ్బంది పడుతున్నారు. మురికి నీరు వాహనదారులపై పడుతోంది. అలాగే రంగనాయకులపేట, గాంధీనగర్ తదితర వీధుల్లో కూడా మురికినీటిని రోడ్లపై వదులుతున్నారు. వెంటనే పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామాల్లో విష జ్వరాలు



వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులు

సిద్దవటం, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : వాతావరణ మార్పుల ప్రభావం వల్ల గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలాయి. వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వంటి జ్వరాల వల్ల అట్లూరు, పి.కొత్తపల్లె, గొల్లపల్లె, కనుమలోపల్లె ప్రజలు సోమవారం కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో చికిత్సలు తీసుకున్నారు. కడుపునొప్పి, చలి జ్వరం, విరేచనాలు, కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. గ్రామాల్లో వాతావరణ మార్పులు సంభవించడంతో అపరిశుభ్రత, తాగునీటి కలుషితం వల్ల జ్వరాలు సోకినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ విషయమై డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ సిద్దవటం కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో ఆది, సోమ వారాల్లో అధికంగా వైరల్ ఫీవర్, టైఫాయిడ్ లక్షణాలతో చికిత్సలు తీసుకుంటున్నారని, కొంతమంది అడ్మిట్‌లో ఉన్నారని తెలిపారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

9న వినాయకుని కల్యాణం



కల్యాణానికి ముస్తాబైన ఆలయం

పెనగలూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పి.కొత్తపల్లెలో నిర్మించిన కార్యసిద్ది వినాయక స్వామి ఆలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆగస్టు 9న కల్యాణోత్సవం జరుగుతుందని పి.కొత్తపల్లె పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవం ఏర్పాట్ల కోసం విరాలాలు కొత్తపల్లె ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు.

'టీటీడీ ముందు రూములు ఎలా నిర్మిస్తారు'

రాజంపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట పట్టణం టీటీడీ కల్యాణ మండపం ముందు రూములు ఎలా నిర్మిస్తారని పీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూల భాస్కర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పేదవారి కోసం తిరుమల తిరుపతి దేవస్థానం వారు కల్యాణ మండపం నిర్మిస్తే వైసీపీ కార్యకర్తలకు ధారాదత్తం చేసినట్లైందన్నారు. కల్యాణ మండపం తన సొంతదిగా భావించి ముందుపక్క రూములకు అనుమతులు ఇస్తున్నారంటే ప్రభుత్వం ఉందా లేదా అన్నట్లుందన్నారు.

ఘనంగా నాగులచవితి వేడుకలు

నందలూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : నాగులచవితి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పుట్టవద్దకు చేరుకుని పాలు పోసి మొలక వచ్చిన సజ్జలు, నువ్వులపిండిని చలిపిండిని నైవేద్యంగా సమర్పించారు. నందలూరు జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఎస్టీ ఆర్‌నగర్‌లోని పుట్టల వద్ద పూజలు నిర్వహించారు.

వర్గీకరణతోనే యానాదులకు న్యాయం



రాజంపేటలో ర్యాలీ చేస్తున్న యానాదులు

రాజంపేట టౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీ వర్గీకరణతోనే యానాదులకు న్యాయం జరుగుతుందని యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరు చిన్న పెంచలయ్య యానాది అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పులి శివశంకర్ ఆధ్వర్యంలో రాజంపేట పాతబస్టాండు నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు డప్పులు మోగిస్తూ, నృత్యం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్టీ వర్గీకరణ చేసి చేయాలని కోరుతూ యానాది రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ వైఖోం నిదియాదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కల్లూరు చిన్న పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది యానాదులు ఉన్నారన్నారు. రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు బాపట్ల బ్రహ్మయ్య, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెవ్వూరి సుబ్బారావు, పొన్నూరు అంకమ్మరావు, మల్లికి చెంచయ్య, కొమరగిరి మాల్యాద్రి, మల్లికార్జునరావు, దుర్గాప్రసాద్, శ్రీనివాసులు, మహిళా నాయకురాలు ఉష, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జలకం శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు వెలుగు సుధాకర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ చట్టం అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

రాజంపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ సంక్షేమ చట్టం అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు సబ్‌కలెక్టర్ నిధియాదేవికి వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్రయ్య ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, కొంతమంది మృతి చెందుతున్నారని తెలిపారు. దీంతో వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్, భవన నిర్మాణం సహాయ కార్యదర్శి మహమ్మద్‌హుస్సేన్, నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి : ఏఐటీయూసీ

రైల్వేకోడూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మిక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మాదారాజు గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రైల్వేకోడూరు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా వెల్ఫేర్ బోర్డు ద్వారా పథకాలను కార్మికులకు ఇవ్వాలన్నారు. దారి మళ్లించిన వెల్ఫేర్ బోర్డు నిధులను వెంటనే బోర్డుకు జమ చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మిక ప్రయోజనాలకే వినియోగించాలన్నారు. భవన నిర్మాణ రంగ సామగ్రి ధరలను అదుపు చేయాలన్నారు. అనంతరం రైల్వేకోడూరు తహసీల్దార్ కోనేటి అమర్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాండురంగయ్య, మల్లికార్జున, నరసింహులు, భాస్కర్, గోపీ, హేమంత్, హరిబాబు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రామాపురం, జూలై28(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ గువ్వలచెరువు హరిజనవాడలో గత మూడు రోజుల నుంచి పారిశుధ్యంపై డాక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య సిబ్బంది పర్యటించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జ్వరం ఉన్న వారికి రక్త నమూనాలు తీసుకొని మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో డయేరియా, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నాయన్నారు. తాగు నీటిని వేడి చేసుకుని తాగాలన్నారు. వేడి పదార్థాలను తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. ఎవరికైనా జ్వరాలు వచ్చిన వెంటనే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. డ్రైనేజీల్లో మురుగును శుభ్రపరిచి వాటిపైన బ్లీచింగ్, సున్నం చల్లించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **Smt. Kovvuru Ramanamma W/o K. Prasad, Sri Kovvuru Ganesh S/o K. Prasad** R/o D.No. 35/28-18, Mahaboob Basha Street, Rayachoty Town, Post, Mandal Annamayya District under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within seven days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after five days will not binding upon my client's company for the below schedule property.

SCHEDULE OF PROPERTY:-Annamayya Dist. erstwhile YSR Kadapa District, Rayachoty sub. Reg. Dist. Rayachoty Mandal at Rayachoty Village Fields in **Sy. No. 605/1, 605/2** an extent of **75 Square Yards** vacant site out of 150 square yards out of Ac. 1-36 cents vacant site :**Bounded by:** East – Site of Nasyam Mahammad Kaleem, K. Habibulla Khan, West - 18 Feets width Rasta, North - Site of Chintala Manohara, South - Site of Mundla Chandrasekhara Reddy **Measuring :** East - West (Length) = 45 feets, North - South (Width) = 15 feets. (Property covered under registered sale deed No. 5106/2016 (S.R.O. Rayachoty)

C. SUNIL KUMAR REDDY, B.A., B.L.
ADVOCATE, Rayachoty, 9441738746

భుజంగేశ్వరస్వామికి పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

రైల్వేకోడూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భుజంగేశ్వరస్వామికి సోమవారం పూజలు నిర్వహించారు. స్వామివారికి మొదట వివిధ రకాల అభిషేకాలు చేశారు. పూలతో అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. అర్చకులు బోయలకుంట్ల పవన్‌కుమార్‌శర్మ, దూర్జటి యోగీశ్వర్‌శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వాహనదారులు పర్మిట్లు కలిగి ఉండాలి

రామాపురం, జూలై28(ఆంధ్రజ్యోతి): వాహనం నడిపే ప్రతి డ్రైవర్ వద్ద వాహనానికి సంబంధించి అన్ని పర్మిట్లు కలిగి ఉండాలని లేని పక్షంలో వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నమయ్య జిల్లా రాయచోటి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ గాయత్రి అన్నారు. కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్తరోడ్డు నారాయణపురం వద్ద సోమవారం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ గాయత్రి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ నిర్వహించారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, ANNAMAYYA DIVISION
"e-procurement tender notice"

Tenders are invited on e-procurement platform **Short Tender Notice NIT No. 01 to 02/EE/APEWIDC/ANMY/2025-26, Dt. 28.07.2025** in Annamayya District.

NIT No. 01 & 02 downloading commencement on 28.07.2025 and closing date may be viewed in e-Procurement.gov.in

For further details can be viewed at https://tender.apeprocurement.gov.in or contact cell : 91828 83943

K. Nagi Reddy
EXECUTIVE ENGINEER
APEWIDC, ANNAMAYYA.

ఘనంగా శ్రావణ మాస పూజలు

వీరబల్లి, జూలై28(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలయాల్లో శ్రావణ మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రావణ సోమవారం సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేయడంతో పాటు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వంగిమళ్ల గ్రామం ఎర్రగట్టుపై మల్లేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల గ్రామోత్సవం



విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న ప్రజలు

చిట్వేలి, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : చిట్వేలి మండలం పాతచిట్వేలిలోని భద్రకాళి సమేత వీరభద్ర ఆలయంలో ప్రతిష్ఠించనున్న విగ్రహాలను కార్యనిర్వాహకులు, ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో మేళతాళాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. సంకల్పం, దైవత్వంతో ముందుకు వచ్చిన గ్రామ యువత ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతల సహకారంతో ఆలయాలకు పూర్వవైభవం సంతరించుకుంటుంది.

ఎస్టీ కాలనీ విద్యార్థులకు బస్సు సౌకర్యం

చిట్వేలి, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : మైలపల్లె పంచాయతీ వైఎస్ఆర్ ఎస్టీ కాలనీకి విద్యార్థుల సౌకర్యార్థం సోమవారం ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. ఈ గ్రామం నుంచి సుమారు 12 విద్యార్థులు ప్రతిరోజు చిట్వేలి ఉన్నత పాఠశాలకు ఆటోలో వెళ్లేవారు. రోజు ఆటో చార్జీలు భరించలేక తల్లిదండ్రులు, విద్యార్థులను బడికి ఆపివేశారు. ఈ విషయం తెలుసుకున్న రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, మైలపల్లె గ్రామ నాయకులు యానాదిరాజు రాజంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించారు. అదేవిధంగా మండల విద్యాశాఖాధికారులు కోదండనాయుడు, ఈశ్వరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు గ్రామానికి బస్సు రావడానికి కృషి చేశారని వారికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. సీఆర్పీ చంద్రశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ల్యాబ్ ప్రారంభం

● విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు
● ఎమ్మెల్యే శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి

ఓబులవారిపల్లె, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఆల్ఫామెర్తేన్ మేనేజింగ్ డైరెక్టర్ దూడల సుధాకర్‌యాదవ్ దాతృత్వంతో సుమారు రూ.25 లక్షల విలువ చేసే కంప్యూటర్, కెమిస్ట్రీ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, నియోజకవర్గ ఇన్‌చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ప్రాంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ దేవరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవాలని పిలుపునిచ్చారు.టీడీపీ సీనియర్ నాయకుడు పున్నాటి వాసుదేవరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రాజు, కల్లా చలపతి, అనుమలగుండం చంద్రమోహన్, సర్పంచ్ జయపాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మైనార్టీ నాయకులు వలీ, జమీర్ అక్బర్‌బాషా పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి : సీఐ



మాట్లాడుతున్న సీఐ బాబు

ఒంటిమిట్ట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సీఐ బాబు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఒంటిమిట్టలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు హాస్టల్ నుంచి బయటకు వెళ్లకుండా ఉండాలన్నారు. రాత్రివేళల్లో బయటకు తిరగకూడదన్నారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. హాస్టల్ వార్డెన్ శివశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

రైల్వేకోడూరు రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తెలిపారు. సోమవారం మండలంలోని అనంతరాజుపేట పంచాయతీకి చెందిన శ్రీనివాసులుకు మంజూరైన రూ. రూ.54,077 చెక్కును, హస్తి సబ్బారామరాజుకు మంజూరైన రూ.43,961 చెక్కును టీడీపీ మహిళ నాయకురాలు ముక్కా వరలక్ష్మితో కలిసి బాధితులకు అందించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక భారం లేకుండా ఉండడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందన్నారు.

నేడు రాయచోటికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, జూలై28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రవాణా, యువ జన, క్రీడా శాఖ మంత్రి ఈ నెల 29న మగళవారం రాయచోటిలో ప్రజలకు అందుబాటులో ఉంటారని మంత్రి క్యాంప్ కార్యాలయం వారు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను మంత్రికి విన్నవించుకోవాలని వారు సూచించారు.

'కౌలు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి'

రాయచోటిటౌన్, జూలై28(ఆంధ్రజ్యోతి): కౌలు రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి గుర్తింపు కార్డులు అందజేయాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంగిమళ్ల రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన రైతు సంఘం నేతలు హరినాధనాయుడు, రంజాన్‌అలీఖాన్, రామాపురం నేతలు నవీన్‌కుమార్‌రెడ్డి, షబ్బీర్‌బాషా, ఆఫీస్‌లతో కలిసి రాయచోటి తహసీల్దార్ నరసింహకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రిసోర్సుపర్సన్ రాఘవేంద్ర కులకర్ణి

కురబలకోట, జూలై 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు నైపుణ్యాలను ప్రదర్శిస్తే మెరుగైన ఉద్యోగవకాశాలను సాధించవచ్చునని రిసోర్సుపర్సన్ రాఘవేంద్ర కులకర్ణి అన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని డీమ్డ్ టు బి మిట్స్ విశ్వవిద్యాలయంలో సోమవారం ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం ఆధ్వర్యంలో కాగ్నిజెంట్ బృందం ఆన్ క్యాంపస్ ప్రీ ప్లేస్‌మెంట్ కనెక్ట్‌పై విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా పరిశ్రమల అంచనాలకు తగ్గట్టుగా, నియామక ప్రక్రియలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి రంగంలో భవిష్యత్ ఉందని రంగంలో రాణిస్తే మెరుగైన ఉద్యోగవకాశాలను సాధించవచ్చునన్నారు. ప్రధానంగా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. దాని కోసం విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంతో పాటుగా టెక్నాలజీలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి శ్రీదేవి, వేణు చౌదరి పాల్గొన్నారు.



ప్రజల కోసమే పీజీఆర్ఎస్ కార్యక్రమం

● ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు



దివ్యాంగుడి వద్ద సమస్యను తెలుసుకుంటున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటిటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): పలు రకాల సమస్యలతో వచ్చే ప్రజల కోసమే ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు చెబుతున్న ప్రతి ఒక్క సమస్యను వివరాలతో సహా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కరించమని ఆదేశించారు. బాధితులు చెబుతున్న మాటల్లో వాస్తవికతను దృష్టిలో పెట్టుకుని సమస్యలను పరిష్కరించడంలో వేగం పెంచాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీతనం కలిగి ఉండాలని, ప్రత్యేకించి వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని వారి పరిధిలో గల పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని రైల్వేకోడూరు మండలం సి.కమ్మపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు బాలు కోటేశ్వరరావు (బాబు రాజేశ్వరమ్మ) నడవలేని పరిస్థితిలో తన తల్లి సమస్యను చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్పీ అతని వద్దకు వెళ్లి సమస్యను విన్నారు. అతను ఇచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో అతని సమస్యను పరిష్కరించాలని రాజంపేట ఏఎస్పీని ఆదేశించారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

● డైట్ ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌బాబు



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డైట్ ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌బాబు

రాయచోటిటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూలస్తంభాలని డైట్ ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్చన కళాశాలలో ఈ నెల 28 నుంచి 31 వరకు పాఠశాల నాయకత్వ లక్షణాలపై నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ తరగతుల ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారతారని తెలిపారు. ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధనా పద్ధతులను అవలంభించాలని సూచించారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలన్నారు. అనంతరం డైట్ సీనియర్ లెక్చరర్ నరసింహారెడ్డి, అనంతరం అర్చన విద్యాసంస్థల డైరెక్టర్ పాపిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, అనంతరం సమగ్ర శిక్ష ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ జనార్ధన్‌లు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు వెలుగులు నింపేలా, వారికి సరైన మార్గ నిర్దేశనం చేసేలా ఉపాధ్యాయులు పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ షమీముల్లా, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులు, డైట్ లెక్చరర్ కరీముల్లా, శిక్షణ ఇచ్చే మాస్టర్ ఫెసిలిటేటర్స్, జిల్లాలోని 280 మంది ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదుపు తప్పి ఆటో బోల్తా

● ఒకరికి స్వల్ప గాయాలు



పెద్దవంకలో అదుపు తప్పి బోల్తాపడ్డ ఆటో

సిద్దవటం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భాకరాపేట -సిద్దవటం రహదారి పోలీసు బెటాలియన్ సమీపాన లోకాజ్‌వేపై సోమవారం అదుపు తప్పి ఆటో బోల్తా పడడంతో విజయ్ అనేవ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ బాబు మాట్లాడుతూ గువ్వల చెరువు నుంచి పాలకోవ వ్యాపారం నిమిత్తం సిద్దవటానికి వచ్చామని, తిరుగు ప్రయాణంలో భాకరాపేట సమీపాన బద్వేలు వైపు వెళుతున్న వాహనం అడ్డు రావడంతో తప్పించబోయి అదుపు తప్పి బోల్తాపడిందని తెలిపారు. ఆటోలో ఉన్న విజయ్ అనేవ్యక్తికి స్వల్పగాయాలు కావడంతో స్థానిక ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించామని, ప్రమాదం జరిగిన ఘటనలో ఆటో పాక్షికంగా దెబ్బతినిందని తెలిపారు. ఈ విషయమై ఎస్ఐ మహమ్మద్‌రఫీ మాట్లాడుతూ జరిగిన ఘటనపై విచారిస్తున్నామని, ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు అందలేదన్నారు.

సామాజిక తనిఖీ నిష్పక్షపాతంగా చేయాలి

గుర్రంకొండ, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో కూలీలు చేసిన పనులు, సీసీ రోడ్లు, గోకులాల షెడ్లు, హార్టికల్చర్ పనులను నిష్పక్షపాతంగా తనిఖీ చేయాలని ఎస్ఆర్పీ తిరుమలేష్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సామాజిక తనిఖీ బృందం కోఆర్డినేట్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల పొలాలు, చెరువు పనులు, సీసీ రోడ్లు, గోకులాల షెడ్ల పనులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ మధుబాబు, ఏపీవో జయరామిరెడ్డి పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా మినరల్ వాటర్‌ప్లాంట్స్

● మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వ్యాపారం
● లైసెన్స్‌లు, ఐఎస్ఐ గుర్తింపులు ఉండవు
● నాణ్యతకు తిలోదకాలు...
● ప్రజల ఆరోగ్యంతో చెలగాటం
● విచ్చలవిడిగా వాటర్ బాటిల్స్ విక్రయం
● పట్టించుకోని మున్సిపల్, ప్రజారోగ్యశాఖ అధికారులు



ప్రైవేటు వాటర్ ట్యాంకర్ వద్ద నగదు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్న ప్రజలు



కొత్తపేటలో నూతనంగా వెలసిన ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్

అది అన్నమయ్య జిల్లా కేంద్రం.. అందులోనూ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ. ఇక్కడ గుటగుటా తాగడానికి లీటర్ల కొద్దీ మద్యం దొరుకుతుందేమో కానీ దప్పిక తీర్చుకోవడానికి గుక్కెడు మంచినీళ్లు లభించవు. వెలిగల్లు ప్రాజెక్టు నుంచి రాయచోటి మున్సిపాలిటీకి నీటిని సరఫరా చేసే నీటి పథకానికి నెల నెల లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆ నీరు తాగడానికి పనికిరాకుండా పోతున్నాయి. దీంతో రాయచోటి పట్టణ ప్రజల దాహార్తి తీర్చుకునేందుకు ప్రతినిత్యం వీధుల వెంబడి వచ్చే మినరల్ వాటర్ ట్యాంకర్‌లను ఆశ్రయించక తప్పడం లేదు.

రాయచోటిటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో మినరల్ వాటర్ ప్లాంట్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఐఎస్ఐ మార్క్ లేకుండా నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నప్పటికీ అటు మున్సిపల్ అధికారులు కానీ, ఇటు ప్రజారోగ్య శాఖ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. జిల్లా కేంద్రంలో వీధివీధికి విచ్చలవిడిగా వెలుస్తున్న వాటర్‌ప్లాంట్ ద్వారా నిర్వాహకులు కోట్లు గడిస్తున్నారు. శుద్ధమైన తాగునీటి జలాలను అందిస్తామని చెబుతూ నీటి వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ఒక్కో వాటర్ క్యాన్ ధర రూ.10-30ల వరకు విక్రయిస్తున్నారు. కేవలం రాయచోటి పట్టణమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం వాటర్ ప్లాంట్ విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. వాటర్ ప్లాంట్స్ నిర్వాహకులు నీటిశుద్ధి కోసం అవగాహన రాహిత్యంతో విపరీతమైన కెమికల్స్ వాడకంతో ప్రజలు అనేక రకాలైన జబ్బులకు గురవుతున్నారు. నాసిరకం ఆక్సిజన్ వినియోగిస్తూ వేల సంఖ్యలో వాటర్ ప్యాకెట్లు, బాటిల్స్ తయారు చేస్తున్నారు. అంతేగాక ఐఎస్ఐ నిబంధన ప్రకారం లైసెన్సులు పొందకుండానే నీటి వ్యాపారాలకు తెరతీస్తున్నారు. ఇలా కేంద్రంలో కనీస నిబంధనలను పాటించకుండా అక్రమంగా మినరల్ వాటర్ ప్లాంట్స్ సుమారు 100కు పైగా ఏర్పాటు చేసి మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తున్నారు.

ఐఎస్ఐ మార్క్ గురించి అడక్కూడదు

సాధారణంగా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహించాలంటే సుమారు అరకోటికి పైగా ఖర్చు అవుతుంది. అయితే ఐఎస్ఐ అనుమతి లేని మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణకు రూ.20 లక్షల లోపే అవుతుంది. గంటకు వెయ్యి లీటర్లు కెపాసిటీతో పనిచేసే ప్లాంట్‌కు ఒక ధర, గంటకు 10 వేల నుంచి 20 వేల లీటర్లు ఉత్పత్తి చేసే ప్లాంట్స్‌కు ఒక ధర నిర్ణయిస్తున్నారు. దీంతో వాటర్ ప్లాంట్ నిర్వాహకులు అధిక శాతం నీటి వ్యాపారం అతి తక్కువ ఖర్చుతో ఐఎస్ఐ మార్కు అనుమతి లేకుండా విచ్చలవిడిగా నీటి వ్యాపారం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు.

నాణ్యత ప్రమాణాలు గాలికి

సాధారణంగా వాటర్ ప్లాంట్‌లో పనిచేసే కార్మికులకు ఆరు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించాల్సి ఉంది. అలాగే నీటిని శుద్ధి చేయాలంటే నీటిని ముందుగా ఇసుక ఫిల్టర్‌లోకి, అనంతరం కార్బన్ ఫిల్టర్‌లోకి పంపాలి. తర్వాత రెండు ఫిల్టర్స్ ద్వారా శుద్ధి చేసి ఆర్‌వో ప్లాంట్‌కు నింపాలి. అక్కడ నుంచి రివర్స్ ఓస్మాసిస్ ద్వారా యూఎస్‌ఏ ర్యాంపునకు ఆపై ఫెర్టిలైజేషన్ చేసిన అనంతరం ఓజోనైజేషన్ చేయాలి. అక్కడి నుంచి నీటిని ట్యాంకులకు నింపి అక్కడ 24 గంటల వరకు నిల్వ ఉంచిన తర్వాతే వినియోగించాల్సి ఉంది. అలాగే ప్రతి వాటర్ ప్లాంట్ కేంద్రంలో మైక్రో బయోకెమిస్ట్రీ ల్యాబ్‌తో పాటు ప్లాంట్‌లో ఏసీ ర్యాబ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే రాయచోటి పట్టణంలో ఉన్న ఏ ఒక్క వాటర్ ప్లాంట్‌లో కూడా నియమ నిబంధనలు ఆచరణలకు నోచుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇటువంటి నీటిని తాగితే ప్రజలు మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్స్‌లో నీటి అమ్మకాల నాణ్యతపై దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం

- వాసుబాబు, మున్సిపల్ కమిషనర్, రాయచోటి

రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్స్‌ను ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. పట్టణంలో ప్రభుత్వ వాటర్ ప్లాంట్స్ 9 ఉండగా అందులో మూడు మాత్రమే నడుస్తున్నాయి. మిగిలిన 6 వాటర్ ప్లాంట్స్ రన్నింగ్‌లో లేవు.

ప్రతి పల్లెలోనూ మినరల్ వాటర్ ట్యాంకులు



కోనంపేటలో నిరుపయోగంగా ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్

లక్కిరెడ్డిపల్లె, జూలై 28(ఆంధ్రజ్యోతి): అసలే వర్షాలు లేక గ్రామాల్లో ఉన్న మంచినీటి పథకం బోర్లు ఎండిపోతున్న తరుణంలో ఇదే అదునుగా చేసుకొని ప్రైవేటు మినరల్ వాటర్ యాజమాన్యం ప్రతి పల్లెకు ట్యాంకులు తిప్పుతూ బిందె రూ.10 క్యాన్ రూ.20 వసూలు చేస్తున్నారు. అయితే ఆ వాటర్ పూర్తి స్థాయిలో శుద్ధి చేశారా లేదా అలాగే తీసుకెళ్లి పల్లెలో విక్రయిస్తున్నారా అనే విషయంపై అధికారులు ఏ మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపణలున్నాయి. గతంలో 2016లో ఎంపీ గ్రాంట్ కింద లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో ఆవరణంలో, అలాగే కోనంపేటలో ప్రభుత్వ మినరల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం అవి మూలనపడ్డాయి. ఇదే అదునుగా ప్రైవేటు ప్లాంట్లు వెలిసి అందినకాడికి ప్రజల నుంచి దోచుకుంటున్నారు. లక్కిరెడ్డిపల్లెలో దాదాపు పదిపైనే ప్రైవేటు వాటర్ ప్లాంట్లు ఉన్నా అధికారులు చోద్యం చూస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు శుభ్రమైన నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు, రైతులు

రాజంపేటటౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏపీకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ వైఖోం నిదియాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో దాదాపు 20వేల ఎకరాలకు పైగా బొప్పాయి సాగు చేస్తున్నారన్నారు. సాగు కోసం రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేశారని, అందుకుతగ్గ ఫలం అందడం లేదన్నారు. రైతులు కల్తీ విత్తనాలు, దళారులతో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అందుకు సబ్‌కలెక్టర్ స్పందిస్తూ మార్కెటింగ్ హార్టికల్చర్ ఇండస్ట్రియల్ అధికారులతో సమావేశమై న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్, రైతు సంఘం ఏపీకేఎస్ జిల్లా నాయకుడు మణి, కోటయ్యనాయుడు, డి.గిరిబాబురాజు, పెంచల్‌రెడ్డి, శివక్రిష్ణచౌదరి, విశ్వనాథ్‌రెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

పెట్టుబడుల కోసమే సీఎం పర్యటన

● రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): పెట్టుబడుల కోసమే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదేళ్ల రాష్ట్రాన్ని దోచుకొని పారిశ్రామికీకరణ అనే పదమే రాష్ట్రంలో వినపడకుండా చేసి ప్రజల జీవనోపాధిని వైసీపీ నేతలు దెబ్బతీశారన్నారు. దెబ్బతిన్న ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకే ఆయన పర్యటిస్తున్నారని తెలిపారు. పేదల భూములు దోచుకోవడానికి వైసీపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొస్తే, సీఎం చంద్రబాబు అంతర్జాతీయ కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. పారిశ్రామికవేత్తలకు విశ్వాసం, నమ్మకం కల్పించి రాష్ట్రానికి సీబీఎస్ పరిశ్రమలు తెస్తుంటే వైసీపీ భవిష్యత్ చీకటి మయం అవుతుందనే భయంతో తాడేపల్లి ప్యాలెస్ నేతలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారన్నారు. చంద్రబాబు కృషితో రాష్ట్రానికి పరిశ్రమలు రావడంతో వాటిని ఆపేందుకు జగన్‌రెడ్డి కుట్రలు పన్నుతున్నారన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల మినహా మరే ఇతర సంస్థలకు కూటమి ప్రభుత్వం ఎకరా రూ.99 పైసలకే ఇవ్వలేదన్నారు. కంపెనీలకు భూకేటాయింపులపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉర్సా డేటా సెంటర్‌కు ఎకరా రూ.55 లక్షలు, ఐటీ ఆఫీస్‌కు ఎకరా రూ.ఒక కోటి చొప్పున భూమి కేటాయించామన్నారు.

ఐదేళ్ల జగన్‌రెడ్డి అసమర్థ పాలన వలన ఎఫ్‌డిఐల్లో దేశంలో ముందుండాల్సిన రాష్ట్రం రూ.6,808.20 కోట్లతో అట్టడుగుకు చేరిందన్నారు. కోర్టు పర్మిషన్ తీసుకొని మరీ సతీ సమేతంగా ప్రత్యేక విమానంలో దావోస్ పర్యటనకు పెట్టుబడుల కోసం అని చెప్పి ప్రజాధనంతో జగన్‌రెడ్డి ఫ్యామిలీ టూర్ వేశారని విమర్శించారు.

హార్సిలీహిల్స్‌లో కొండచిలువ



ఘాట్‌రోడ్డులో కొండచిలువను రోడ్డు దాటిస్తున్న దృశ్యం

బి.కొత్తకోట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ ఘాట్‌రోడ్డులో ఓ కొండ చిలువ ప్రత్యక్షమైంది. ఘాట్‌రోడ్డులోని గంగోత్రి కొలను సమీపంలోని మలుపులో దీన్ని పర్యాటకులు గమనించారు. చిన్నపాటి జంతువులను మింగి ఎగువ భాగంలోంచి రోడ్డుపైకి వచ్చింది. కడుపు బరువైన కారణంగా రోడ్డుకు ఆనుకొని వున్న పిట్టగోడను దాటి దిగువ భాగంలోకి వెళ్లలేకపోయింది. విషయం తెలియడంతో పలువురు సంఘటనాస్థలంలో గుమికూడారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఇంతలో కొండపై నివాసం వుంటున్న దేవదాసు అనే వ్యక్తి ధైర్యం చేసి ఓ కర్ర సాయంతో కొండచిలువను పిట్టగోడ దాటించాడు. దీంతో ఆ పాము సురక్షితంగా అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. కొండచిలువను కాపాడిన దేవదాసును అటవీశాఖ అధికారులతో పాటు పలువురు అభినందించారు.

విషద్రావణం సేవించి వీఆర్ఏ మృతి

ఓబులవారిపల్లె, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొర్లకుంట గ్రామ పంచాయతీకి చెందిన వీఆర్ఏ ఓబులవారిపల్లె రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఉన్న పొలాల దగ్గర మృతి చెందినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. చీర్ల కృష్ణయ్య(65) కొర్లకుంట వీఆర్ఏ గత రెండు రోజులుగా కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో విషద్రావణం తాగి మృతిచెందడంతో వారు లబోదిబోమంటున్నారు. కాగా అతనికి భార్య, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

పెంచలోరి నిత్యాన్న పథకానికి విరాళం




ఆలయ అధికారులకు నగదు అందజేస్తున్న దృశ్యం

రాపూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పెంచలకోనలో భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్న పథకానికి రైల్వే కోడూరుకు చెందిన నాలబాల ఆనంద్‌కుమార్, రోహిణీలత దంపతులు సోమవారం రూ. 1,18,000 దేవస్థానం సిబ్బందికి అందించారు. అనంతరం దాతలకు ఆలయ అధికారులు మూడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలికిరి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఆఫ్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.అంజలీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బి.కాం జనరల్, బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ బాటనీ కోర్సుల్లో ప్రవేశాలకు అవసరమైన దరఖాస్తులు కళాశాలలోనే అందుబాటులో వున్నాయని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తయిన అర్హత కలిగిన విద్యార్థినులు వెంటనే దరఖాస్తులు పంపుకోవచ్చని వివరించారు.

దూసుకొచ్చిన మిల్లర్.. విరిగిన కాలు



కాలువిరిగిన బాలిక నందిత

బి.కొత్తకోట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కాంక్రీట్ మిల్లర్ మీదకు దూసుకురావడంతో ఓ బాలిక కాలు విరిగిన సంఘటన సోమవారం బి.కొత్తకోటలో జరిగింది. పట్టణంలోని బైపాస్‌రోడ్డు ఎస్సీ కాలనీకి చెందిన రామాంజులు కుమార్తె నందిత(11) ఉదయం స్కూలుకు వెళ్లేందుకు రోడ్డుపై నడుచుకుంటూ వెళుతోంది. అదే సమయంలో తన ముందు ఓ కాంక్రీటు మిల్లర్‌ను ఈడ్చుకుంటూ కూలీలను ఎక్కించుకుని ఓ టెంపో వెళుతోంది. కాగా ప్రమాదవశాత్తు మిల్లర్‌కు కట్టిన తాడు తెగిపోయింది. దీంతో ఆ మిల్లర్ వెనక్కు వచ్చి నందితను ఢీకొనడంతో ఆ బాలిక కిందపడిపోయింది. మిల్లర్ కాలు మీద వెళ్లడంతో కాలు నుజ్జునుజ్జయింది. దీంతో కుటుంబీకులు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమచికిత్స అనంతరం మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అంకిశెట్టిపల్లె నల్లగుట్టను పరిరక్షించండి

● పాడి రైతుల ఆవేదన



నల్లగుట్టను కాపాడాలని సబ్‌కలెక్టర్‌కు విన్నవిస్తున్న అంకిశెట్టిపల్లె గ్రామస్థులు

మదనపల్లెటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకిశెట్టిపల్లె నల్లగుట్టను ఆక్రమణల నుంచి పరిరక్షించాలని అంకిశెట్టిపల్లె, వేంపల్లె గ్రామాల రైతులు సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు విన్నవించారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్‌తో రెండు గ్రామాల రైతులు మాట్లాడుతూ అంకిశెట్టిపల్లె శివారులో 75 ఎకరాల విస్తీర్ణంలో నల్లగుట్ట వుందన్నారు. అనాధిగా ఈ గుట్టలోకి పశువులు తోలుకుని మేత మేపుకుంటున్నామన్నారు. అలాగే ఇదే గుట్ట పేట్లో గంగమ్మ దేవతను ప్రతిష్టించి ప్రతిఏటా గంగ జాతర నిర్వహిస్తున్నామన్నారు. ఈ గుట్టలో శీతాఫలం, పలురకాల పండ్లు కోసుకుని ఎస్టీలు, ఎస్సీ, బీసీలు జీవనాధారంగా బతుకుతున్నారని తెలిపారు. కొంత కాలంగా కొందరు నల్లగుట్టలో బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేస్తుండగా గ్రామసభ నిర్వహించి, ప్రజలందరం వ్యతిరేకించామన్నారు. తాము బుద్ధ ప్రార్థనలకు వ్యతిరేకం కాదని, తమ జీవనాధారం అడ్డంకిగా వున్న అంశాలపైనే వ్యతిరేకిస్తున్నామన్నారు. దీనిపై విచారించి నట్టగుట్టను పరిరక్షించి గ్రామస్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకిశెట్టిపల్లె సర్పంచ్ శరత్‌రెడ్డి, ఎం.రమణ, ఎం.సుధాకర్, కె.వెంకటరమణ, ఎం.రమణనాయక్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు 83 అర్జీలు

పీజీఆర్ఎస్ కార్యక్రమానికి డివిజన్ నలుమూలల నుంచి 83 మంది అర్జీలు వచ్చాయి. సోమవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మదనపల్లె ప్రభుత్వాస్పత్రిలో రోగులకు చికిత్స చేయకుండా ప్రైవేటు ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారని సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పీటీఎం మండలంలోని వ్యాసరాయస్వామి ఆలయ భూములను వీఆర్‌వో అక్రమంగా కొందరు భూస్వాములకు ఆన్‌లైన్ చేయిస్తున్నారని లక్ష్మన్న ఫిర్యాదు చేశాడు. వీటితో పాటు ఎక్కువగా భూ వివాదాలు, సర్వే సమస్యలపైనే వినతులు వచ్చాయి. వీటిని వారం రోజుల్లోగా విచారించి బాధితులకు సమాధానం పంపాలని సంబంధిత అధికారులను సబ్‌కలెక్టర్ ఆదేశించారు.

మదనపల్లె సీఐ ఎరిషావలి సస్పెన్షన్?

మదనపల్లె, జూలై 28 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అలసత్వం వహించారని మదనపల్లె వన్‌టౌన్ సీఐ ఎరిషావలిని సస్పెండ్ చేస్తూ సోమవారం డీజీపీ హరీశ్‌కుమార్ గుప్త ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లె సమీపంలోని నల్లగుట్టపై ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధుడి విగ్రహం తలను గుర్తు తెలియని వ్యక్తులు నరికిన విషయం తెలిసిందే. దీనిని నిరసిస్తూ నిందితులను అరెస్టు చేయాలంటూ బాస్ అధినేత, పీటీఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వన్‌టౌన్ సమీపంలోనే అరగుండు, అరమీసంతో నిరసన తెలిపారు. ఇందులో ఆందోళనకారులను కట్టడి చేయడంలో సీఐ ఎరిషావలి విఫలమయ్యారని పోలీసు పెద్దలు భావించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు సమాచారం వెళ్లడంతో సీఐని సస్పెండ్ చేస్తూ డీజీపీ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

వ్యక్తిని కాపాడిన పోలీసులు

సిద్దవటం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం గ్రామనివాసి ఖాజాపీర్ అనే యువకుడు సోమవారం రాత్రి స్థానిక పెన్నానది వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తూ నదిలో పడ్డాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పెన్నానదిలోకి గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టి యువకుడిని క్షేమంగా వెలికితీశారు. ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ పెన్నానది వద్దకు ఎవరూ వెళ్లవద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా వెళ్లడం సరికాదన్నారు.

'కమిటీ నిబంధనలు పాటించాలి'

గుర్రంకొండ, జూలై 28(ఆంధ్రజ్యోతి): గుర్రంకొండ మార్కెట్ యార్డులో వ్యాపారులు కమిటీ నిబంధనలను పాటించాలని వైస్ చైర్మన్ నౌషాద్‌అలీ అన్నారు. సోమవారం గుర్రంకొండ మార్కెట్ యార్డులో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి చిన్న క్రేట్‌లను అమలు చేయాలని సూచించారు. అలాగే వేలంలో పాడిన ధరనే రైతులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బయ్యారెడ్డి,బాబాజాన్, కార్యదర్శి కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకాంక్ష జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్


మాట్లాడుతున్న 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్

కడప కలెక్టరేట్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): భౌగోళిక పరిస్థితుల వల్ల వెనుకబడిన జిల్లాలను ఆకాంక్షిత జిల్లాలుగా కేంద్రం గుర్తించిందని, ఆయా జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని రాష్ట్ర 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ఆకాంక్షిత జిల్లాల అంశంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాలో కడప జిల్లాలోని జమ్మలమడుగు, చింతకొమ్మదిన్నె మండలాలను ఎంపిక చేశారన్నారు. ప్రధాని మోదీ సంకల్పం వికసిత్ భారత్ సాధించాలన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర 2047 సాధనకు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పథంలో నడపడం జరుగుతోందన్నారు. ఆరోగ్యం, పోషకాహారం, విద్య, మౌలిక సదుపాయాలు, వ్యవసాయానికి సంబంధించిన 49 సూచికలతో డాష్ బోర్డు ద్వారా రియల్ టైమ్ పురోగతిని ట్రాక్ చేయడం ఆకాంక్షిత జిల్లా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన ఆకాంక్షిత జిల్లా విధానం సఫలీకృతం అవుతోందనడానికి వైఎస్సార్ కడప జిల్లా సాధించిన ఫలితాలే నిదర్శనమన్నారు. 2019-24 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో కేంద్ర ప్రాయోజిత పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు పెట్టడంలో విఫలమైందన్నారు. దీంతో ఆశించిన ప్రగతిని సాధించే విషయంలో వెనుకబడిందనారు. 2024లో డబుల్ ఇంజన్ సర్కారు మ్యాచింగ్ గ్రాంట్ పెట్టడం, సకాలంలో పేదలకు విద్యకు సంబంధించిన అవసరాలపైన స్పందించడం, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడం, మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల జిల్లాలో ఇపుడిప్పుడే సానుకూల ఫలితాలు రాబట్టడం జరుగుతోందన్నారు. ఆరోగ్యం, పోషకాహారం, మాతా శిశు మరణాలు, పిల్లల ఆరోగ్యం, ఇతర ఆరోగ్య, పోషకాహార సూచికలకు సంబంధించి 2025 మార్చి నాటికి 35వ స్థానానికి చేరుకుందన్నారు. విద్య వ్యవసాయం, ఆర్థిక చేయూత, మౌలిక సదుపాయాలు లాంటి 5 అంశాలలో రాష్ట్రంలో పురోగతి సాధించే దిశగా సత్ఫలితాలను ఇస్తోందన్నారు. ఇప్పటి వరకు ఆకాంక్షిత జిల్లా వైఎస్సార్ కడప జిల్లాకు రూ.11.01 కోట్లు నిధులు అందాయన్నారు. వినియోగానికి రూ.10.32 కోట్లు, నిల్వ నిధులు రూ.6.9 కోట్లు కాగా రూ.93 లక్షల పనులు రద్దు చేయడం జరిగిందన్నారు. కొత్తగా వచ్చిన నిధులు రూ.5కోట్లతో కలిపి జిల్లా కేంద్రంలో నిల్వ ఉన్న నిధులు రూ.6.62 కోట్లు అని 20 సూత్రాల చైర్మెన్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీవో హజరత్తయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైవీయూలో ఇంటర్వ్యూలు

కడప ఎడ్యుకేషన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): యోగి వేమన యూనివర్సిటీ పీజీ కళాశాలలోని ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ విభాగానికి గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కోసం ఈనెల 31వ తేదీ ఉదయం 10గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ తెలిపారు. మైక్రోబయాలజీలో పీహెచ్‌డీ, నెట్/స్లెట్ అర్హత కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హత ప్రమాణాలు ఉన్న ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా ప్రిన్సిపాల్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఒక పోస్టుమాత్రమే ఖాళీఉందన్నారు.

చెర్లోపల్లె ఎంపీటీసీ మృతి



పెండ్లిమర్రి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెర్లోపల్లె ఎంపీటీసీ, యాదవాపురం గ్రామానికి చెందిన ఆదిమూలం కృష్ణయ్య (78) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఉదయాన్నే ఛాతిలో నొప్పిగా ఉందని చెప్పడంతో కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎంపీటీసీగా ఎన్నికయ్యాడు. ఇతనికి భార్య వెంకట సుబ్బమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత


మొక్కలు నాటుతున్న అధికారులు

● డీఆర్‌వో విశ్వేశ్వరనాయుడు

కడప(వినాయకనగర్), జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీఆర్‌వో, రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేక అధికారి విశ్వేశ్వర్‌నాయుడు పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కడప నగరంలోని చెమ్ముమియాపేట జెడ్పీ బాలుర హైస్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్వేశ్వరనాయుడు, స్టెఫ్ సీఈఓ సాయిగ్రాస్‌లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పెద్దవి చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రతి విద్యార్థి మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, తద్వారా భవిష్యత్ తరాల వారికి మేలు చేసిన వారవుతారన్నారు. అనంతరం ప్రతి విద్యార్థికి ఒక మొక్క పంపిణీ చేసి.. వాటిని ఇంటి వద్ద నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి.సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవి, పీడీ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

● అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాశ్‌బాబు

కడప క్రైం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయాలని అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాశ్‌బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసుకాన్ఫరెన్స్ హాలులో అదనపు ఎస్పీ సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో అదనపు ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ అబ్దుల్‌కరీం, మహిళా పీఎస్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐఆర్, డీఏలను వెంటనే ప్రకటించాలి


మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి

ప్రొద్దుటూరు టౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యం, మధ్యంతర భృతిని త్వరగా ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు విడతల కరువు భత్యం ప్రకటించిందని, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతల కరువు భత్యాన్ని ఇంతవరకు ప్రకటించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై నుంచి 12వ పీఆర్సీ అమలు చేయాల్సి ఉండగా ఇంతవరకు దాని ప్రస్తావనే లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పీఆర్సీ కమిషన్‌ను నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ఇవ్వాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన 11వ పీఆర్సీ బకాయిలు, కరవు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాగరాజు, సుబ్బారెడ్డి, క్రిష్ణయ్య, అబ్దుల్‌ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలతో పెరిగిన పోలింగ్ బూత్‌లు

పులివెందుల రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పులివెందుల నియోజకవర్గంలో ప్రభుత్వ ఆదేశాలతో పోలింగ్ బూత్‌లు పెరిగినట్లు తహసీల్దార్ నజీర్ అహ్మద్ తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి.. మారిన పోలింగ్ బూత్‌లు, పెరిగిన పోలింగ్ బూత్‌ల గురించి వివరించారు. పులివెందులలో వార్డ్ నెంబర్ 16, 26, 33, 32, (13,14,15), 15, 12తో పాటు వేంపల్లెలోని రామాలయం వద్దనున్న పోలింగ్ కేంద్రాలలో 1200పైగా ఓటర్లు ఓటు వేసేవారన్నారు. ఇపుడు వాటిని విభజించి ఆయా పోలింగ్ కేంద్రాల సమీపంలోనే 8 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 301 పోలింగ్ కేంద్రాలు ఉండగా పెరిగిన వాటితో 309 పోలింగ్ కేంద్రాలు అయ్యాయన్నారు. అలాగే శిథిలావస్థకు చేరిన పోలింగ్ కేంద్రాలు, మరమ్మతులకు గురైన పోలింగ్ కేంద్రాలను మార్చడం జరిగిందన్నారు. సింహాద్రిపురం మండలంలో సింహాద్రిపురంలో 2, కోవరంగుట్టపల్లెలో 2, అంకాళమ్మగూడూరులో 1, పులివెందుల మున్సిపాలిటీలోని యర్రగుడిపల్లె, చక్రాయపేట మండలంలోని కె.రాజుపల్లెలో పోలింగ్ కేంద్రాలను అతిసమీపంలో మార్చడం జరిగిందన్నారు. అలాగే సింహాద్రిపురం మండలంలో పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించిన నేపథ్యంలో అదే ప్రాంతంలోనే మూడు పోలింగ్ కేంద్రాల పేర్లు మార్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీటీ వెంకటరెడ్డి, ఆర్‌ఐ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచారం కేసులో మహిళకు ఏడేళ్లు జైలు శిక్ష

ప్రొద్దుటూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): వ్యభిచారం నిర్వహిస్తున్న కేసులో షేక్ హసీనా అలియాస్ బీబీ అనే మహిళకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.12వేల జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఫైజున్నీసా సోమవారం తీర్పు ఇచ్చారు. 2015 జూలై 25న వసంతపేటలోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో అప్పటి వన్‌టౌన్ సీఐ మహేశ్వరరెడ్డి దాడి చేసి షేక్ హసీనా అనే మహిళతో పాటు ఇల్లూరు మల్లికార్జునరెడ్డిలను అరెస్టు చేసి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టుకు పంపించారు. జూలై 28న విచారణ జరిపి ఏ1 నిందితురాలు షేక్ హసీనాపై నేరం రుజువు కావడంతో ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.12వేల జరిమానా విధించారు. రెండవ నిందితుడు ఇల్లూరు మల్లికార్జునరెడ్డిని నిర్దోషిగా పరిగణించి విడుదల చేశారు. ఈ కేసులో అడిషనల్ పీపీ బి.రాంప్రసాద్‌రెడ్డి వాదనలు వినిపించారు.

పెళ్లి చేసుకుంటానని మోసం.. యువతి ఆత్మహత్యాయత్నం

ప్రొద్దుటూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని ఓ యువతిని మోసం చేయడంతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురై యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. ప్రొద్దుటూరు మండలం కాల్వకట్ట వీధికి చెందిన మహేశ్వరరెడ్డి అనే వ్యక్తి ఓ అమ్మాయి 2018 నుంచి ప్రేమించుకుంటున్నారు. 2019లో పెళ్లి చేసుకుంటానని చెప్పి.. అప్పటి నుంచి ఆ అమ్మాయితో సహజీవనం చేస్తున్నాడు. పెళ్లి గురించి ఆ అమ్మాయి ఎప్పుడు ప్రస్తావించినా చేసుకుంటానని చెప్పి వాయిదాలు వేస్తూ వచ్చాడు. ఇటీవల ఆ అమ్మాయి గర్భం దాల్చింది. దీంతో బలవంతంగా గర్భం తీయించాడు. ఈ వ్యవహారం అబ్బాయి తల్లిదండ్రులకు తెలియడంతో వారు ఆ అమ్మాయికి ఫోన్ చేసి దారుణంగా తిట్టారు. ఈ విషయం మహేశ్వరరెడ్డికి చెప్పగా.. నిన్ను పెళ్లి చేసుకోను ఏమి చేసుకుంటావో చేసుకోఅని బెదిరించాడు. దీంతో మనస్థాపం చెందిన ఆ యువతి ఈనెల 20వ తేదీ యాసిడ్‌తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రూరల్‌పోలీసులు మహేశ్వరరెడ్డి, అతని తల్లి సావిత్రి, తండ్రి దస్తగిరిరెడ్డి, మామ రాజేశ్వరరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కొండపేటలో చోరీ

బంగారు నగలు, నగదు అపహరణ


చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు, డాగ్‌స్క్వాడ్

చెన్నూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు చొరబడి బంగారుతో పాటు నగదు చోరీ చేసిన ఘటన చెన్నూరు మండలం కొండపేటలో జరిగింది. బాధితుడు పోలీసులకు తెలిపిన వివరాల మేరకు.. కొండపేటకు చెందిన సురేంద్ర ఇంటిలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రూ.2.10 లక్షల నగదుతో పాటు రెండు ఉంగరాలు, రెండు జతల మాటీలు, జత చెంప సవరాలు, రెండు జతల కమ్మలు చోరీ చేశారు. ఈ మేరకు సీఐ క్రిష్టారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్రాహ్మణవీధిలో చోరీ

కడప క్రైం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కడప నగరం బ్రాహ్మణ వీధిలో ఓ రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. వన్‌టౌన్ పోలీసుల వివరాల మేరకు పద్మజ అనే రిటైర్డ్ ఉద్యోగి ఆదివారం కుటుంబ సభ్యులతో టౌన్‌కు వచ్చింది. తిరిగి ఇంటికి వెళ్లి చూడగా గుర్తు తెలియని దొంగ ఇంట్లోని బీరువాలో ఉంచిన 7తులాల నగలను అపహరించినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి

మైదుకూరు రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన నల్లమారు నాగభూషణం (48) అతిగా మద్యం తాగి డీహైడ్రేషన్‌కు గురై సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నాగభూషణం జీపు డ్రైవర్‌గా పనిచేస్తు మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం రాత్రి అతిగా మద్యం తాగి స్థానిక కడప రోడ్డులో రోడ్డు పక్క నిద్రపోయి.. అక్కడే డీహైడ్రేషన్‌కు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య ఓబులమ్మ ఉన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్.. ముగ్గురు అరెస్టు

వల్లూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు... గోటూరు పొలాల సమీపంలో అక్రమంగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలను కొనసాగుతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందిని అప్రమత్తం చేసి దాడులు నిర్వ హించామన్నారు. తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 18,500 నగదు, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చేనేతల సమస్యలపై కలెక్టర్ ఆరా


చేనేత కార్మికులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే ఆది, భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మండలం గూడెం చెరువు రాజీవ్‌నగర్ కాలనీలోని మోరగుడి చేనేత కాలనీలో సోమవారం కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి పర్యటించారు.

ఈ సందర్భంగా చేనేత కార్మికుల సమస్యలపై కలె క్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం మగ్గాలు నేస్తున్నారా.. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు చేనేత కార్మికులు తమకు గుంత మగ్గం ఉందని, తమను చిన్న చూపు చూస్తున్నారని, పనులు అంతంత మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి చేనేతలతో మాట్లాడుతూ గతంలో తాను ఇళ్లు ఇప్పించామని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సాయిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య బీమా విషయంలో వృద్ధుల అనాసక్తి'

కడప సెవెన్ రోడ్స్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య బీమా పొందేందుకు వృద్ధులు తగినంత శ్రద్ధ చూపించడం లేదని లాన్సెట్ అధ్యయన ప్రధాన రచయిత, ఎల్వీ ప్రసాద్‌నేత్ర వైద్యశాల కన్సల్టెంట్ నేత్ర వైద్యులు డాక్టర్ బ్రిజేష్ టక్కర్, మరో అధ్యయన రచయిత డాక్టర్ రాజ్ నారా యణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎల్‌వీపీ ఈఐలో సోమవారం విడుదల చేసిన లాన్సె ట్ పరిశోధన ఫలితాలపై వారు మాట్లా డుతూ భారతదేశంలో క్యాటర్యాక్ట్ (కంటి శుక్లాలు) శస్త్ర చికిత్స చేయించుకున్న ప్రతి 20 మంది వృద్ధులలో కేవలం ముగ్గురు మాత్రమే ఆరోగ్య బీమా కలిగి ఉన్నట్లు ప్రముఖ వైద్య పత్రిక లాన్సెట్ పరిశోధన వెల్లడించిందన్నారు.

ఆరోగ్య బీమా తగినంత కవరేజ్ ఉన్నప్పుడు మాత్రమే మెరుగైన చికిత్సలు ద్వారా మంచి దృష్టి ఫలితాలను అందించేందుకు వీలవుతుందని తమ అధ్యయనం తెలుపుతుందన్నారు. 70ఏళ్ల పైబడిన సాధారణ క్యాటరాక్ట్ శస్త్రచికిత్స చేయించుకున్న దేశంలోని నాలుగు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక) నిర్వహించగా 38,387 మంది రోగులలో కేవలం 16.07శాతం మంది మాత్రమే ఏదోక రకమైన బీమా కవరేజ్ కలిగి ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.

తప్పిపోయిన మహిళ ఆచూకీ లభ్యం


ఆచూకీ లభ్యమైన మహిళను చూపుతున్న ఎస్ఐ తిమోతి

కలసపాడు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ముదిరెడ్డిపల్లె గ్రామా నికి చెందిన షేక్ మస్తాన్ బీబీ అనే మహిళ ఆచూకీ లభించినట్లు ఎస్ఐ తిమోతి తెలిపారు.

ఈనెల 21వ తేదీ ఇంటి నుంచి వెళ్లిపోయి అదృశ్యమైన ఆమె హైదరాబాద్‌లోని బంధువుల వద్ద ఉంటూ అక్కడ పనికి వెళ్తున్నట్లు ఫోన్ ద్వారా గుర్తించామన్నారు. పోసు సిబ్బంది అక్కడకు వెళ్లి ఆమెను తీసుకువచ్చి సోవవారం బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

ఎరువుల కొరత తీర్చాలి

● కలెక్టర్‌కు రైతు సంఘం నాయకుల వినతి

కడప సెవెన్ రోడ్స్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎరువుల కొరతను తీర్చాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం రైతు సంఘం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత, కృత్రిమ కొరతతో రైతులుచాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నో సమస్యలను అధిగమించి ఈరోజులలో రైతులు వ్యవసాయం చేస్తున్నారన్నారు. రైతులకు తగినంత ఎరువులను అందించకపోవడం వల్ల కొంతమంది ఎరువుల దుకాణదారులు కృత్రిమ కొరతనుసృష్టించి అధిక ధరల కు ఎరువులను రైతులకు అమ్ముతున్నారన్నారు. రైతులకు ఎరువులను సరఫరాచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411596, శ్రీకాళహస్తి - 9985411596

WANTED
Wanted Female Maths, Hindi and PET for Primary and Higher section. Fluency in English is must. Security guards - 2, Contact in person with yur resume. Bhuvaneshwari Vidyankethan, Tiruchanoor. Cell : 99663 71716.
AJT-1473

FLAT FOR SALE
Tiruchanoor: Tudu approved New 2BHK appartment, 1015sq.ft, East face 4th flour with all amenities in very prime location Flat for sale near Mullapudi petrol bunk Rs.32 Lakhs (Negotiable). Cont. 98664 79268, 99801 46168
AJT -1477

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237932

పంచభూత శివలింగయాత్ర
రామేశ్వరం, పంచభూత శివలింగాలు, 6 సుబ్రమణ్యస్వామి క్షేత్రాలు తేది:08-08-25. 5 రోటిరికి రూ.8500/- (A/c బస్సు, భోజనం, రూం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-240613

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

గండికోట నుంచి 5వేల క్యూసెక్కుల నీరు విడుదల

కొండాపురం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టు నుంచి మైలవరం జలాశయానికి సోమవారం 5000 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు ఈఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. ఆదివారం 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, సోమవారం 5000 క్యూసెక్కులకు పెంచామన్నారు. మైలవరం రైతుల అవసరాల దృష్ట్యా 2 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు ఈఈ తెలిపారు. అదేవిధంగా జీఎన్ఎస్ఎస్ మెయిన్‌కెనాల్‌కు 150 క్యూసెక్కులు, పైడిపాలెం రిజర్వాయిర్‌కు 330 క్యూసెక్కులు, తాగునీటి అవసరాల దృష్ట్యా 20 క్యూసెక్కుల నీటిని వదులుతున్నామన్నారు. ప్రస్తుతం గండికోట ప్రాజెక్టులోకి వచ్చే ఇన్‌ఫ్లో లేదని ఈఈ తెలిపారు. ప్రస్తుతం గండికోట ప్రాజెక్టులో 13.7 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా గండికోట ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 26.85 టీఎంసీలు.

పైడిపాలెం రిజర్వాయర్‌కు...

గండికోట ప్రాజెక్టు నుంచి పైడిపాలెం రిజర్వాయిర్‌కు సోమవారం నీటిని విడుదల చేశారు. గండికోట ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్ వద్ద తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ చైర్మెన్ మారెడ్డి జోగిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మోటర్లు ఆన్‌చేసి నీటిని విడుదల చేశారు. పంప్‌హౌస్ నుంచి మూడు మోటర్ల ద్వారా 330 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతం రైతుల అవసరాల దృష్ట్యా నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలోని రైతులకు ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జలవనరులశాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


గండికోట పంప్‌హౌస్ వద్ద పూజలు నిర్వహిస్తున్న తుంగభద్రప్రాజెక్టు హైలెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి


గండికోట ప్రాజెక్టు నుంచి మైలవరానికి విడుదలవుతున్న నీళ్లు

15లోగా బంగారు కుటుంబాలను గుర్తించాలి

● ఎంపీడీవో రమేశ్

నిమ్మనపల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): పీ-4 పథకంలో అర్హులైన కుటుంబాలను ఆగస్టు 15లోగా గుర్తించాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీ-4పై పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, వెల్‌ఫేర్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ-4 పథకంలో ఇప్పటి వరకు 506కుంటుబాలను గుర్తించామన్నారు. వెనుకబడి అట్టడుగున వున్న 20శాతం కుటుంబాలను గుర్తించి వారిని దత్తత తీసుకొని వారికి ఆర్థిక సమానతలు తీసుకురావడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అలాగే ఉన్నత వర్గాల నుంచి 10శాతం మంది బంగారుకుటుంబాలను దత్తత తీసుకొని సహాయసహకారాలు అందించి పేదరికం నుండి అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు. ఇప్పటికే డాక్టర్లు, ఇంజనీర్‌లు, ఎన్‌ఆర్‌ఐలు, వ్యాపారస్తులు ముందుకు వచ్చినట్లు తెలిపారు. అలాగే వెల్‌ఫేర్ అసిస్టెంట్‌లు రూట్‌మ్యాప్‌ను అనుసరించి ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌ను పొందే లబ్ధిదారుల మొబైల్ నెంబరును ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు, ఏపీఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ వలలో చిక్కితే జీవితం చిత్తే

● పీలేరు అర్బన్ ఎస్‌ఐ లోకేశ్


సమావేశంలో మాట్లాడుతున్న పీలేరు అర్బన్ ఎస్‌ఐ లోకేశ్

పీలేరు రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి): అత్యాశకు పోయి సైబర్ దొంగల వలకు చిక్కితే జీవితం నాశనం అవుతుందని పీలేరు అర్బన్ ఎస్‌ఐ లోకేశ్ తెలిపారు. సోమవారం పీలేరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఉద్యోగాలు ఇప్పిస్తామని, లక్కీడిప్ తగిలిందని, బ్యాంకు ఖాతాకు నగదు జమ చేస్తామని మాయమాటలతో ఆశ చూపి మీ సెల్‌ఫోన్‌కు వచ్చిన ఓటీపీ చెప్పమంటారని, దుండగుల మాటలు నమ్మి ఓటీపీ చెబితే ఖాతా ఖాళీ అవుతుందని హెచ్చరించారు. ఉద్యోగులు, విద్యావంతులు విద్యార్థులే ఎక్కువగా సైబర్ నేరగాళ్ల బాధితులు అవుతున్నారన్నారు. సైబర్ దొంగలు మొదట సంక్షిప్త సందేశం ద్వారా వలవేసి ముగ్గులోకి దిపుతారని, వీరి బారిన పడిన పలువురు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మరికొందరు ఆర్థికంగా దివాలా తీస్తున్నారని వివరించారు. సెల్‌ఫోన్‌లో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరం మేరకు వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు రుణయాప్‌ల వలలో చిక్కుతున్నారని, అప్రమత్తంగా ఉంటూ ఇతరులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

నిమ్మనపల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని ఎస్‌ఐ తిప్పేస్వామి అన్నారు. సోమవారం మండలంలోని తవళం మోడల్ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌క్రైం, రోడ్డు ప్రమాదాలు, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో వచ్చే లింకులను టచ్ చేయరాదని తెలిపారు. అలాగే చదువుకొనే వయస్సులో పెళ్లిళ్ల చేయడం నేరమని, 18ఏళ్ల దాటిన తరువాత మాత్రమే ఆడ పిల్లలకు వివాహలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు స్వస్తి సలకాలి


కలిచెర్ల హైస్కూల్‌లో మాట్లాడుతున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు

పెద్దమండ్యం, జూలై 28(ఆంధ్రజ్యోతి) బాల్య వివాహాలకు స్వస్తి పలకాలని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని కలిచెర్ల హైస్కూల్‌లో సోమవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రధానంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కాలేజీలు, పాఠశాలల్లో డ్రగ్స్ పదార్థాలు గుర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అసాంఘిక కార్యకలపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మీన నాగలక్ష్మీ, పోలీసులు జాఫర్‌ఖాన్, శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారపట్ల దళితవాడలో తాగునీటి ఎద్దడి

కలికిరి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పారపట్ల పంచాయతీ బాలాజీ దళిత కాలనీలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని గ్రామస్థులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఇరవై రోజులుగా తాగునీరు లేక ఇబ్బందులు పడుతుంటే అధికారులు, స్థానిక సర్పంచు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతమున్న తాగునీటి బోరులో నీటిమట్టం తగ్గిందని, నాలుగు పైపులు వేసినా నీళ్ల అందుబాటులోకి వస్తాయన్నారు. అయినా నిధులు లేవని సాకులు చెబుతూ సమస్యను పరిష్కరించడం లేదని వాపోయారు. ఇరవై రోజులుగా చుట్టుపక్కల రైతుల పొలాల వద్దకు వెళ్లి గొంతు తడుపుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మూడు నెలల నుంచి వీధి లైట్లు కూడా వెలగడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తాగునీరు, వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని కోరారు.

విద్యాభివృద్ధికి కృషి చేయండి

పెద్దమండ్యం, జూలై 28(ఆంధ్రజ్యోతి) ప్రతి ఒక్కరు విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంఈఓ-2 రామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని శివపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజన ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, శివపురానికి వెంకటరెడ్డి, ఆయన సతీమణి రెడ్డిశ్వరి విద్యార్థులకు ఈ ప్లేట్లను అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు సురేంద్రరెడ్డి, విజయలక్ష్మి, చైర్మన్ ఓగులరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, ANNAMAYYA DIVISION
"e-procurement tender notice"

Tenders are invited on e-procurement platform **Short Tender Notice NIT No. 01 to 02/EE/APEWIDC/ANMY/2025-26, Dt. 28.07.2025** in Annamayya District.
NIT No. 01 & 02 downloading commencement on 28.07.2025 and closing date may be viewed in e-Procurement.gov.in
For further details can be viewed at https://tender.apeprocurement.gov.in or contact : 91828 83943

K. Nagi Reddy
EXECUTIVE ENGINEER
APEWIDC, ANNAMAYYA.

విద్యార్థులకు సామాజిక స్పృహ కలిగించాలి

● ఎమ్మెల్యే షాజహాన్ బాషా


కస్తూరిబా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్/మదనపల్లె అర్బన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సామాజిక బాధ్యత గుర్తు చేస్తూ వారికి సామాజిక స్పృహ కలిగించాల్సిన బాధ్యత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల మీద ఉందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. సోమవారం పట్టణంలోని గ్రీన్‌వ్యాలీ స్కూల్‌లో 10 జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, నంద్యాల, సత్య సాయి జిల్లాలకు చెందిన 173 మంది ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించటం ద్వారా వారిని పోటీ ప్రపంచంలో ముందుంచగలమన్నారు. ప్రస్తుతం సమాజంలో నడుస్తున్న మంచి, చెడు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కస్తూరిబా పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద బాలికలను దత్తత తీసుకుని వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టరు దేవరాజు, సీఎంవో, ఇంచార్జి కరుణాకర్, వెండర్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రీన్‌వ్యాలీ విద్యా సంస్థల చైర్మెన్ నాగరాజు, డైరెక్టరు రంగారెడ్డి, అడ్మిన్ దివాకర్, ఆర్పీలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం తగదు

ప్రజా సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయరాదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. సోమవారం మదనపల్లె మండలం బసినికొండ గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కరించాలని, మురుగునీటి కాలువల నిర్మాణం చేయాలని కోరారు. వీటిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీడీవో తాజ్‌మస్రూర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాలుస్వామి, కత్తి లక్ష్మన్న, వెంకటరమణ, చుక్కా విజయ్, నవీన్‌చౌదరి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

వాల్మీకిపురం, జూలై 28(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం పీవీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకులుగా (బోటనీ) పని చేయుటకు గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉమాఅమరేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో ఈనెల 30వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

మల్లయ్య కొండలో ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె, జూలై 28(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లయ్యకొండ సోమవారం అశేషంగా తరలివచ్చిన భక్తుల శివన్నామ స్మరణలతో మార్మోగింది. రాయలసీమ జిల్లాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కుటుంబసమేతంగా భక్తులు మల్లయ్యకొండకు వచ్చి భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ రకాలు పుష్పాలు, పత్రాలతో విశేషంగా అలంకరించి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అలాగే కొండపైన గౌరమ్మ అమ్మవారికి, ఏనుగు మల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కలికిరి పోలీస్ ఇన్‌స్పెక్టర్ రెడ్డిశేఖర్ రెడ్డి బదిలీ



కలికిరి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కలికిరి పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె. రెడ్డిశేఖర్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయనను కర్నూలు డీఐజీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు ఆయన పీలేరు ఇన్‌స్పెక్టరు యుగంధర్‌కు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. గత సంవత్సరం ఆగస్టు 11న రెడ్డిశేఖర్ రెడ్డి కలికిరి అప్ గ్రేడెడ్ పోలీసు స్టేషన్‌కు మొదటి సీఐగా బాధ్యతలు చేపట్టారు. కాగా కలికిరి ఇన్‌స్పెక్టర్‌గా కడప నుంచి అనిల్‌కుమార్‌ను నియమించినట్లు సమాచారం.

సీపీఐ కార్యదర్శిగా టీఎల్ వెంకటేశ్



పీలేరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పీలేరు నియోజకవర్గ కార్యదర్శిగా టీఎల్ వెంకటేశ్ మరోమారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీలేరులోని సీపీఐ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఈ మేరకు టీఎల్ వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు. ఆయనతోపాటు సహాయ కార్యదర్శులుగా నరసింహులు, పీవీ రమణ ఎన్నికయ్యారు. వెంకటేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి అవకాశం ఇచ్చిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న టీడీపీ నాయకులు

తంబళ్లపల్లె, జూలై 28(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు డేరంగుల చంద్ర, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీధర్ నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని కుక్కరాజుపల్లె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సోముశేఖర్, టీడీపీ నాయకులు ఎస్‌ఆర్‌ఐ బావాజాన్, గురునాథ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణ మానవ బాధ్యత

తంబళ్లపల్లె, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్రకృతి పరిరక్షణ మానవ బాధ్యతని, విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు మనుగడ ఉంటుందని పోర్డు సంస్థ డైరెక్టరు లలితమ్మ అన్నారు. సోమవారం ప్రపంచ ప్రకృతి దినోత్సవం సందర్భంగా గుండ్లపల్లెలో ప్రకృతి పరిరక్షణపై రైతులు, స్థానికులకు అవగాహన కల్పించారు. భూముల అభివృద్ధి, మొక్కల పెంపకం, వాటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం తదితర అంశాలను వివరించారు. పకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్సల్టెంట్ ప్రహల్లాద, పోర్డు సిబ్బంది రమణ, సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

'ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనదే'

మదనపల్లె టౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై వుందని యూత్ రెడ్‌క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ వి.గురుమూర్తి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ప్రకృతి దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించారు. పర్యావరణంలో మొక్కలు, జంతువులు మధ్య అవినాభవ సంబంధం వుందని, జీవ వైవిధ్యాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎకో క్లబ్ సభ్యులు కుసుమప్రియ, మోహనవల్లి, సూర్యశేఖర్‌రెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.

గ్యారంపల్లె పీహెచ్‌సీపై ఫిర్యాదు

పీలేరు రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి): కేవీపల్లె మండలం గ్యారంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్, సిబ్బందిపై డీఎం అండ్ హెచ్‌వోకు ఎస్‌ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల అమృత్‌తేజ సోమవారం ఫిర్యాదు చేశారు. ఆదివారం సాయంత్రం పీలేరుకు చెందిన సైదు, ప్రభు యువకులు దిచక్రవాహనంపై వెళుతూ ప్రమాదంలో గాయపడ్డారు. చికిత్స నిమిత్తం గ్యారంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా పీహెచ్‌సీ మూసిఉందని, దీంతో ఆందోళనకు గురైన యువకులు ఫోన్ ద్వారా ఆసుపత్రి సిబ్బందికి సమాచారమిచ్చారన్నారు. అర్థ గంట తర్వాత ఆసుపత్రి సిబ్బంది వచ్చి చికిత్స చేశారన్నారు. ఈ క్రమంలో ఎస్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీ వద్ద నిరసన తెలిపారు. ఫిర్యాదుపై స్పందించిన డీఎంహెచ్‌వో డ్యూటీలో ఉన్న వారికి షోకాజ్ నోటీస్ ఇచ్చి విచారణ చేసి విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహిరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తిమ్మిరెడ్డిపల్లెలో ట్యాంకర్లతో మంచినీటి సరఫరా

పెద్దతిప్పసముద్రం జూలై 28(ఆంధ్రజ్యోతి): తుమ్మరకుంట పంచాయతీలోని తిమ్మిరెడ్డిపల్లె, కొత్తపల్లె గ్రామాల్లో తాగునీటి బోర్లలో నీటిమట్టం పడిపోవడంతో తాగునీటి ఎద్దడి నెలకొంది. ఈ విషయమై 'ఆంధ్రజ్యోతి'లో వార్త ప్రచురితమైంది స్పందించిన అధికారులు ఎట్టకేలకు తిమ్మిరెడ్డిపల్లె, కొత్తపల్లె గ్రామాల్లో మంచినీటి బోర్లు మరమ్మతులు చేసే వరకు ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా కొన్ని గ్రామాల్లో మంచినీటి సమస్యలు ఉన్నా యని, అక్కడ కూడా బోర్లు వేయనున్నట్లు అధికారులు తెలిపారు.

శక్తి యాప్‌పై విద్యార్థినులకు అవగాహన

బి.కొత్తకోట, జూలై 28(ఆంధ్రజ్యోతి): మహిళల సంరక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వాలు అందుబాటులోకి తెచ్చిన చట్టాలు, యాప్‌లపై విద్యార్థినులు అవగాహన కలిగి వుండాలని సీఐ జీవన్‌గంగనాథ్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక మోడల్‌స్కూల్‌లో విదార్థినులతో అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తియాప్‌ను ప్రతిఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మాద కద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఈవ్ టీజింగ్‌పై పోలీసులకు సమాచారమిస్తే తగుచర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ మోసానికి గురైతే 1930నంబరుకు కాల్ చేయాలన్నారు.

పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలి

రామసముద్రం, జూలై 28(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాలలో పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలని ఎంపీడీవో గఫూర్ తెలిపారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులుతో సమావేశం నిర్వహించారు. గ్రీన్ అంబాసిడర్లు లేకుంటే కొత్తవారిని నియమించుకుని పారిశుధ్య పనులు వేగవంతం చేయాలన్నారు. చికెన్ సెంటర్లు, హోటళ్ల, పండ్ల వ్యాపారస్తులు చెత్తను రోడ్డు పక్కన వేయకుండా వారిని చైతన్యపరచాలని సూచించారు.

రెవెన్యూ అధికారుల అలసత్వంతో ఇబ్బందులు


తహశీల్దార్ కార్యాలయం ఎదుట మాట్లాడుతున్న రైతులు

కలకడ, జూలై 28(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అధికారుల అలసత్వంతో పొలాలకు వెళ్లే దారి సమస్య పరిష్కారం కాక ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాటవారిపల్లె పంచాయతీ గరుడప్పగారిపల్లె రైతులు వాపోయారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా పలువురు రైతులు భూములోకి వేళ్లేందుకు సర్వే నెంబరు 221లోని పొలం గుండా బండి బాట రికార్డులో ఉన్నట్లు తెలిపారు. అయితే అదే సర్వే నెంబరులో కొంత భూమిని కలిగిన గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, అతని కుమారుడు మట్టిని తోలి దారిని పొలంలోకి కలుపుకోవడానికి యత్నిస్తున్నారని, దీనివలన ఇతర పొలాలకు వేళ్లేందుకు దారిలేక పంట సాగు చేయలేమని వివరించారు. ఇదే కారణంగా మధ్యలో ఉన్న కుమ్మరకుంటచెరువు వర్షాలకు నిండితే వెనుకనే ఉన్న వ్యవసాయ భూములు ముంపునకు గురవుతాయన్నారు. సమస్యను పరిష్కరించాలని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్లకు వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తు సీపీఐ నాయకులు

నిమ్మనపల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ మండల అధ్యక్షుడు నరేశ్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు నిరసన తెలిపి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు దాదాపు 12 రకాల సౌకర్యాలు కల్పించి వాటి ద్వారా క్లైములు పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. జగన్ ప్రభుత్వంలో సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి 46వేల క్లైములను మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో కార్మికులు శ్రీరాములు, భాషా, నల్లప్ప, రామచంద్ర, గంగాధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెం.1214ను రద్దు చేయాలి

పీలేరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని భవన నిర్మాణ రంగ కూలీలకు అశనిపాతంగా మారిన జీవో నెం.1214ను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ నాయకుడు నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జీవో నెం.1214 ద్వారా భవన నిర్మాణ బోర్డును రద్దు చేసి దాని నిధులను ఇతర అవసరాలకు మళ్లించి రాష్ట్రంలోని 46 వేల మంది కార్మికుల క్లైయిములకు నిధులు మంజూరు చేయలేదన్నారు. అందువల్ల ఆ జీవోను రద్దు చేసి కార్మికుల క్లైయిములను పరిష్కరించాలన్నారు. అంతే కాకుండా లేబర్ కార్యాలయాలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ములకలచెరువు, జూలై 28(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఏపీ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం వారు తహసీల్దార్ ప్రదీప్‌కు వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019లో జగన్ ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ జీవో నెంబర్ 1214ను ప్రవేశపెట్టి కార్మికులకు అన్యాయం చేసి బోర్డు నిధులు ప్రభుత్వ అవసరాలకు వాడుకుందన్నారు. జీవో నెంబర్ 1214ను రద్దు చేయాలని, ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా 1996 చట్టం అమలు చేసి 12 రకాల సౌకర్యాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డిమౌలాలి, మమబూబ్‌బాషా తదతరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా


ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

బి.కొత్తకోట, జూలై 28(ఆంధ్రజ్యోతి): భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం జీవోనంబరు 1214 రద్దు చేసి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సలీంబాష, వేణుగోపాల్‌రెడ్డి, రెడ్డెప్ప, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

గడువులోపు సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో శివశంకర్

పీలేరు రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీపై విచారణ జరిపి నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఎంపీడీవో శివశంకర్ తెలిపారు. సోమవారం పీలేరు మడల పరిషత్ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌పై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు ఏశాఖవైనా సత్వరం పరిష్కారం చూపాలని తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పీజీఆర్ఎస్‌కు విధిగా హాజరు కావాలని సూచించారు. పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల ఏర్పాటు తదితర ప్రజావసతుల కల్పనలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఏడీఏ రమణరావు, డీవైఈవో లోకేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో లతీఫ్‌ఖాన్, ఏపీవో అశోకొరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

కురబలకోట, జూలై 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు నైపుణ్యాలను ప్రదర్శిస్తే మెరుగైన ఉద్యోగవకాశాలను సాధించవచ్చునని రిసోర్స్‌పర్సన్ రాఘవేంద్ర కులకర్ణి అన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని డీమ్డ్ టు బి మిట్స్ విశ్వవిద్యాలయంలో సోమవారం ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం ఆధ్వర్యంలో కాగ్నిజెంట్ బృందం ఆన్ క్యాంపస్ ప్రీ ప్లేస్‌మెంట్ కనెక్ట్‌పై విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా పరిశ్రమల అంచనాలకు తగ్గట్టుగా, నియామక ప్రక్రియలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి రంగంలో భవిష్యత్ ఉందని రంగంలో రాణిస్తే మెరుగైన ఉద్యోగవకాశాలను సాధించవచ్చునన్నారు. ప్రధానంగా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. దాని కోసం విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంతో పాటుగా టెక్నాలజీలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి శ్రీదేవి, వేణు చౌదరి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రిసోర్స్‌పర్సన్ రాఘవేంద్ర కులకర్ణి